

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ఎన్డీయే సర్కారు అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటి జిల్లా కలెక్టర్లు సదస్సు వెలగపూడి సచివాలయంలో సోమవారం సుదీర్ఘంగా సాగింది. ఉదయం నుంచి రాత్రి వరకూ సాగిన సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివిధ శాఖలను సమీక్షించి, సాధించాల్సిన ప్రగతిపై జిల్లా కలెక్టర్లకు మార్గదర్శనం చేశారు. 'వికసిత ఆంధ్ర'గా ప్రపంచ పథాన ఏపీని నిలబెట్టేందుకు సాగించాల్సిన ప్రగతి ప్రయాణానికి తొలి అడుగు జిల్లా కలెక్టర్ల సదస్సు నుంచే పడింది.

# టార్గెట్.. ఏపీ బ్రాండ్!

- నేటి సదస్సు రాష్ట్రాభివృద్ధికి నాంది
- త్వరలో 'పేదల సేవలో' మమేకం..
- అక్టోబర్ 2న విజన్ డ్యాక్యుమెంట్ విడుదల
- జిల్లాస్థాయిలో 'విజన్' సిద్ధం చేయండి
- క్షేత్రస్థాయికి వెళ్తేనే మార్పు సాధ్యం
- మంత్రులు, ఎమ్మెల్యేల ఆలోచనల అమలు
- 100 రోజుల్లో మార్పు చూపడమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్ల సదస్సుల్లో సీఎం చంద్రబాబు

2 లో

గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో తీవ్రంగా నష్టపోయిన ఏపీ పునర్నిర్మాణమే ఎన్డీయే సర్కారు లక్ష్యం. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన తరుణమిదే. మనం తీసుకునే నిర్ణయాలే వ్యవస్థల్లో మార్పులకు సంకేతం. మంచి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది. అందుకు మనమంతా కష్టపడాలి. 2047నాటికి ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా ఉండేంతగా కష్టపడాలి. ఆ లక్ష్యాల రూపకల్పన, ప్రణాళికలు సిద్ధం చేసేదే ఈ కలెక్టర్ల సదస్సు. గత ప్రభుత్వం తొలి కలెక్టర్ల సదస్సు నిర్వహించిన మరుసటిరోజే 'ప్రజావేదిక'ను కూల్చి విధ్వంస పాలనకు బీజం వేసింది. ఎన్డీయే ప్రభుత్వం తొలి కలెక్టర్ల సదస్సుతోనే ప్రగతి నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసి -చరిత్ర తిరగరాయబోతోంది. గత ప్రభుత్వ అసమర్థ విధానాల కారణంగా 'బ్రాండ్ ఏపీ' శిథిలమైంది. ఆ శకలాలే పునాదిగా -అభివృద్ధి హర్మ్యాలే నిర్మిద్దాం. అందుకు తొలి అడుగుగా వంద రోజుల ప్రణాళిక సిద్ధం చేశాం. వికసించే ఆంధ్ర లక్ష్యంగా అక్టోబర్ 2న విజన్ డాక్యుమెంట్ ప్రకటిస్తాం. దాని సాధనే మన పనితనానికి, సమర్థతకు గీటురాయి. అసమర్థ ప్రభుత్వం అనిపించుకోవడానికి నేను సిద్ధంగా లేను. ప్రజలు మనల్ని గెలిపించారు. మనం రాష్ట్రాన్ని గెలిపిద్దాం. అందుకు మన నినాదం -వర్క్ హార్డ్. వర్క్ స్మార్ట్. థింక్ గ్లోబల్లీ.

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

## ఇసుక సామాన్యుడి హక్కు

ఇసుక అక్రమాలపై సీబీసీఐడీ దర్యాప్తు చేయిస్తాం: సీఎం

3

## జల ప్రణాళిక సిద్ధం చేయండి

జలవనరుల సమీక్షలో - సీఎం చంద్రబాబు

4

## ఫేక్ ప్రచారాలను తిప్పి కొట్టండి

- సీఎం చంద్రబాబు

4

## సహజ సాగుపై దృష్టి

- వ్యవసాయం రంగం సమీక్షలో సీఎం చంద్రబాబు

4

## యస్.. ఈజ్ ఆఫ్ డూయింగ్!

- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు

4

## చెత్త నుంచీ సంపద!

టీటీడీ తరహాలో కార్పస్ ఫండ్‌కు కృషి: సీఎం

5

## ప్రయివేట్‌తో పోటీపడాలి

ప్రజారోగ్యానికి పెద్దపీట: సీఎం

5

## ఆదరణ పనిముట్లు సత్వరమే పంపిణీ చేయాలి

- సీఎం చంద్రబాబు

5

## నిలిచిన ఇళ్ల నిర్మాణాల బాధ్యత తీసుకుంటాం

- సీఎం చంద్రబాబు

5

## రాష్ట్రాన్ని వర్చువల్ వర్కింగ్ హబ్‌గా మారుద్దాం

విద్యాశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

5

## ప్రభుత్వ ప్రతిష్ట మీ చేతుల్లో.. చేతల్లో!

- కలెక్టర్లకు వందరోజుల ప్రణాళిక
- రాష్ట్ర పునర్నిర్మాణానికి సదస్సు కీలకం
- పారదర్శక పాలనకు సహకరించండి
- పెన్షన్ల పంపిణీలో మీ చొరవ గ్రేట్
- కలెక్టర్ల సదస్సులో సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్



- వివరాలు 6 లో..

## సాగర్‌కు భారీ వరద

12గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్న అధికారులు

- వివరాలు 9 లో..

## శాంతిభద్రతలే కీలకం

- సమర్థ ప్రభుత్వానికి అదే గీటురాయి
- రాష్ట్రాభివృద్ధికీ లా అండ్ ఆర్డర్ కీలకం
- అసమర్థ ప్రభుత్వం అనిపించుకోలేను
- తగినవిధంగా పోలీసింగ్ ప్రణాళిక ఉండాలి
- టెక్నాలజీని సమర్థంగా వాడుకుందాం
- త్వరలోనే కొత్త లిక్కర్ పాలసీ తెస్తాం..
- పోలీస్, ఎక్సైజ్ సమీక్షలో సీఎం చంద్రబాబు

7

## రాష్ట్రానికి పట్టిన శని వైసీపీ!

గనులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర

- వివరాలు 10 లో..

## చంపేస్తామంటున్నారు

- పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలానికి చెందిన బాధితురాలి ఆవేదన
- మార్కాపురంలో తలదాచుకుంటున్నా న్యాయం చేయాలని వేడుకోలు
- మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి భూ కబ్జాలపై ఫిర్యాదులు
- అర్జీలు స్వీకరించిన వర్ల కుమార్‌రాజా, బొల్లినేని, ఆచంట సునీత

9 లో





# టార్గెట్.. ఏపీ బ్రాండ్!

అమరావతి (చైతన్య రథం): గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంసపాలనతో అందరూ నష్టపోయారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. లక్ష్యాలకు అనుగుణంగా అధికారులంతా ముందుకెళ్లాల్సిన అవసరముందన్నారు. వెలగపూడి సచివాలయంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. 'మనం తీసుకునే నిర్ణయాల వల్ల వ్యవస్థలే మారే పరిస్థితి ఉంటుంది. మంచి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది. మనమంతా కష్టపడితే 2047నాటికి ప్రపంచంలోనే మనం నంబర్ వన్‌గా ఉంటాం. ఈ కలెక్టర్ల సదస్సు చరిత్ర తిరగరాయబోతోంది. ప్రజావేదికలో అనాటి సీఎం కలెక్టర్ల సదస్సు పెట్టి కూలగొట్టేశారు. విధ్వంసంతో పాటు పనిచేసే అధికారులను పక్కనబెట్టారు.. బ్లాక్ మెయిల్ చేశారు. బ్రాండ్ ఏపీని దెబ్బతీసేలా గత ఐదేళ్ల పాలన సాగింది. ఒకప్పుడు ఆంధ్రా అధికారులంటే ఢిల్లీలో గౌరవం ఉండేది. ఇప్పుడు చులకన భావం కలిగే పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి అధికారులంతా అంకితం కావాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

- నేటి సదస్సు రాష్ట్రాభివృద్ధికి నాంది
- త్వరలో 'పేదల సేవలో' మమేకం..
- అక్టోబర్ 2న విజన్ డ్యాక్యుమెంట్ విడుదల
- జిల్లాస్థాయిలో 'విజన్' సిద్ధం చేయండి
- క్షేత్రస్థాయికి వెళ్తేనే మార్పు సాధ్యం
- మంత్రులు, ఎమ్మెల్యేల ఆలోచనల అమలు
- 100 రోజుల్లో మార్పు చూపడమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్ల సదస్సుల్లో సీఎం చంద్రబాబు

### ప్రతి నెలా ఒకటో తేదీన 'పేదల సేవలో'..

పేదరిక నిర్మూలనకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమంలో అధికారులు పాల్గొని ప్రజలతో మమేం కావాలని దిశానిర్దేశం చేశారు. పేదరిక నిర్మూలనకు వినూత్న ఆలోచనలతో కలెక్టర్లు ముందుకు రావాలన్నారు. పార్టీ ఆఫీస్‌కి వెళ్లేటపుడు పెద్దఎత్తున ప్రజల నుంచి ఫిర్యాదులుఅందుతున్నాయని..5వేలఫిర్యాదుల్లో సగం భూసమస్యలే ఉన్నాయన్నారు. జగన్‌పాలనలో పెద్దఎత్తున భూకబ్జాలు,అవకతవకలు జరిగాయన్నారు. సర్వే రాళ్ళు, పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో వేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచన గతంలో చూశామని వివరించారు.వ్యవస్థలో ఏదైనా చిన్న తప్పు జరిగితే సరిచేయవచ్చు. మొత్తంగా విధ్వంసం జరిగిన రాష్ట్రాన్ని పునర్నిర్మించాలంటే భారీ కసరత్తు తప్పదు, అహర్నిశలు కష్టపడాలన్నారు. మనం తీసుకునే నిర్ణయాలుభావితరాలకు ఉపయోగపడాలని అంటూ.. 2047కి ప్రపంచంలో భారత నెంబర్ 1 ఎకానమీగా ఉంటుందని,2029లో 3వ లార్జెస్ట్ ఎకానమీకి రాష్ట్రం చేరుకోవాలన్నారు.రాష్ట్రానికి హిస్టారికల్ అడ్వాంటేజెస్ ఉన్నాయని వివరిస్తూ.. గతంలో తొమ్మిదేళ్లలో బెస్ట్ ఎకో సిస్టం తెచ్చామన్నారు. అనంతరం వచ్చిన పాలకులు దాన్ని విధ్వంసం చేయలేదు కాబట్టే అభివృద్ధి కొనసాగింది. కానీ ఏపీలో అలా చేయకపోవడం వల్ల రాష్ట్రం వెనక్కి పోయిందన్నారు.

### జవాబుదారీగా పనిచేయాలి..

ప్రజలకిచ్చిన మాటమేరకు రాష్ట్ర పునర్నిర్మాణం చేయాలంటే ఆర్థిక ఇబ్బందులున్నాయి. కాని, రాష్ట్ర పునర్నిర్మాణానికి ఈ కలెక్టర్ల కాన్ఫరెన్స్ దిశానిర్దేశం చేసేది కాబోతోంది. గత పాలకులు ఐదేళ్లలో ఒక్క కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టలేదంటే పరిపాలన తీరును అర్థం చేసుకోవచ్చు. రాబోయే కాలంలో మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టుకుందామని సీఎం చంద్రబాబు వివరించారు. అధికారులు జవాబు వాదారీతనంతో పనిచేయాలని, కొన్ని కీలక శాఖలు రాష్ట్రాభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. అభివృద్ధితోనే ఆదాయం, ఆదాయం వస్తేనే ప్రజలకు ఖర్చు చేయగలుగుతాం. అభివృద్ధితోనే ప్రజలకు సంతృప్తి ఉంటుంది. మెరుగైన పాలన అందించడం మా బాధ్యత.. దానికి మేం కట్టుబడి ఉంటామని అన్నారు.

### పనిచేస్తే ప్రోత్సహిస్తాం

కలెక్టర్‌గా పనిచేయడం పెద్ద డ్రీమ్ అంటూనే.. పనిచేస్తే అధికారులను ప్రోత్సహిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అధికారులు మానవతాదృక్పథంతో పనిచేయాలన్నారు. మంచి పరిపాలనతో ప్రజలకు మెరుగైన పాలన, జీవన ప్రమాణాలు అందించాలన్నారు. గతంలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీ3)తో భిన్నంగా ముందుకువెళ్లామని, ఇప్పుడు పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్‌నర్‌షిప్ (పీ4) మోడల్‌తో మరింత వినూత్నంగా ముందుకెళ్దామన్నారు. జీరో పావర్టీ అనేది ప్రభుత్వ లక్ష్యంగా వివరిస్తూ.. ఈజ్ ఆఫ్ పబ్లిక్ సర్వీసెస్ రావాలని సూచించారు. ప్రజల జీవనప్రమాణాలు మెరుగయ్యేలా పని చేయాలని కలెక్టర్లకు సూచిస్తూనే.. మానవతా దృక్పథంతో ఆలోచిస్తే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, అలాంటి ఆలోచనకు అధికారులు శ్రీకారం చుట్టాలన్నారు. ప్రభుత్వంలో ఎవరూ పెత్తందారి వ్యవస్థలా ప్రవర్తించకూడదని, అసహ్యంగా మాట్లాడటం, అనవసరంగా దూషించడంలాంటి విధానాలు వద్దని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు వాస్తవాన్ని మీ దృష్టికి తెచ్చినపుడు సంబంధిత సమస్యలు పరిష్కరించాలన్నారు. సింపుల్ గవర్నెన్స్, ఎఫెక్టివ్ గవర్నెన్స్ ఉండాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. త్వరలో గవర్నమెంట్‌కు ఒక యాప్ తెస్తామని, అప్పుడే రియల్ టైమ్‌లో గవర్నెన్స్ ఇచ్చే అవకాశం వస్తుందన్నారు. ఇన్ఫర్మేషన్ బ్రాడ్ కాస్టింగ్ సిద్ధం చేద్దామని పిలుపునిచ్చారు.

### వికసిత ఆంధ్ర మన లక్ష్యం

వికసిత ఆంధ్రప్రదేశ్ మన లక్ష్యం కావాలని సీఎం చంద్రబాబు కలెక్టర్లకు సూచించారు. అక్టోబర్ 2న విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తామన్నారు. కలెక్టర్లు డిస్ట్రిక్ విజన్ డాక్యుమెంట్ తయారుచేయాలని, సెప్టెంబర్ 20కి 100 రోజులు అవుతుందన్నారు. విజన్ 2020ని అప్పట్లో ఎగతాళి చేసినా, చేసి చూపించామన్నారు. అలాగే కొత్త విజన్‌ను ఆలోచించాలని కలెక్టర్లకు సూచించారు.సూపర్ సిక్స్‌హామీలకు కట్టుబడి ఉన్నామని, ఆగస్టు 15న అన్న క్యాంటీన్లు పెట్టబోతున్నామని అంటూ.. నాన్ ఫైనాన్షియల్ ఇష్యూస్‌ను ముందుగా పరిష్కరించాలన్నారు.

### 1995నాటి చంద్రబాబును చూస్తారు

త్వరలోనే మళ్లీ 1995నాటి చంద్రబాబును చూస్తారని సీఎం హృద్యంగా ప్రకటించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించాలని, తద్వారానే మంచి మార్పు సాధ్యమన్నారు. ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నారు. మీ ద్వారా పనులు చేయించాలి. అంగన్ వాడీకి వెళ్తా, డ్రెయిన్‌కు వెళ్తా.. అధికారులు ప్రజల కనీస అవసరాలను గుర్తించాలి. గ్యాస్, స్ట్రీట్ లైట్లు, రోడ్లు, సిమెంట్ రోడ్లు, వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర సమస్యలుగుర్తించి పరిష్కరించాలని సూచించారు. టూరిజానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలంటూనే.. ఎంత పెట్టుబడులు పెట్టారన్నది కాదు, ఎంతమందికి ఉపాధి కల్పించామన్నది ముఖ్యమన్నారు. మంచిగా ఆలోచిస్తే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని, రాష్ట్రంలో నదుల అనుసంధానం జరిగి ప్రతి ఎకరాకూ నీళ్లు అందించాలన్నారు. తద్వారా ఆర్థిక పరిపుష్టి జరుగుతుందని వివరించారు. ఇన్నోవేటివ్‌గా పనిచేయగలగాలి. 'వర్క్ హార్డ్, వర్క్ స్మార్ట్, థింక్ గ్లోబల్లీ' ఇది మన నినాదం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లకు సూచించారు.



# ఇసుక సామాన్యుడి హక్కు

- ఇకపై సచివాలయాల్లోనూ బుకింగ్ సదుపాయం
- రవాణా ఛార్జీలూ అక్కడే చెల్లించొచ్చు
- ఇసుక అక్రమాలపై సీబీసీఐడీ దర్యాప్తు చేయిస్తాం
- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు వెల్లడి



అమరావతి (చైతన్య రథం): ఇసుక కావాల్సిన వినియోగదారులు తమ ప్రాంతంలోని సచివాలయంలో ఇసుక బుక్ చేసుకునే విధానం తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో గనుల శాఖ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై మాట్లాడుతూ ఈ విషయం ప్రకటించారు. ఇసుక ప్రకృతి ప్రసాదించిన సహజ వనరు. అది సామాన్యుడి హక్కు. దాన్ని ఎవరికి వారు ఇష్టానుసారం దోచుకోవడాన్ని ప్రభుత్వం సహించదు. సామాన్యులందరికీ ఇసుక ఉచితంగా లభించేలా పూర్తి పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రీచ్‌నుంచి ట్రక్కులో ఇసుక వినియోగ దారుడి ఇంటికి చేరిన తరువాత, వినియోగదారుడు తనకు ఇసుక చేరిందని చెప్పిన తరువాతే ఆ రవాణా ఖర్చులు ట్రక్కు యజమానికి విడుదలయ్యే విధానం తెస్తామన్నారు. ఇసుక తీసుకెళ్లడానికి ఉపయోగించే ట్రక్కులన్నీ ప్రీపెయిడ్ టాక్సీల తరహాలో ఊబరైజేషన్ చేస్తామన్నారు. రేట్లు కూడా నిర్ణీత పద్ధతిలో ఉండేలా చూస్తామన్నారు. పేదలకు, సామాన్యులకు చెందాల్సిన ఇసుక పక్కదారి పట్టించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



ఇసుకలో ఉదాసీనంగా వ్యవహరించి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దని అధికారులకు సూచించారు.

## తప్పుచేసినోళ్లు తప్పించుకోలేరు

గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమాలు యథేచ్ఛగా జరిగాయని చివరకు సుప్రీం కోర్టుకు చెప్పినా సరే భయపడని స్థితికి వచ్చారన్నారు. తప్పు చేసిన వాళ్లు ఎవరూ తప్పించుకోలేరని, టెక్నాలజీ ద్వారా ఇన్వెస్టిగేషన్ చేస్తామని సీఎం హెచ్చరించారు. అధికారులు కూడా సుప్రీం కోర్టు అడిగిన దానికి ఎలాంటి దాపరికాలు లేకుండా నిష్పక్షపాతంగా నిజాలు తెలియజేయాలని సూచించారు. ఇసుక అక్రమాలపై సీబీసీఐడీ దర్యాప్తు చేయిస్తామన్నారు. ఖనిజ సంపద ప్రభుత్వానికి ఒక ఆదాయ వనరు అని, అందులో అక్రమాలకు తావు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

## ఉచిత ఇసుకకు విస్తృత ప్రచారం

రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తోందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లకు సూచించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో గనులశాఖపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ పలు సూచనలు చేశారు. ఇసుక తవ్వకాలు ప్రభుత్వానికి సవాల్‌గా మారిందంటూనే, ఉచిత విధాన నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇసుక రవాణకు అవుతున్న అదనపు ఖర్చు నామమాత్రమేనన్నారు. ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, స్టాక్ యార్డుల్లో దాదాపు 33లక్షల టన్నుల ఇసుక లభ్యత ఉందన్నారు. ఇసుక కోసం వస్తున్నవారి వాస్తవ అవసరాలనూ ఆరా తీయాలని సూచించారు.

## గత నాలుగేళ్లలో అక్రమ తవ్వకాలు

గడచిన నాలుగేళ్లలో ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగాయని ముఖేష్‌కుమార్ మీనా అన్నారు. చివరకు తవ్వకాల విషయంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు. సుప్రీం కోర్టుకూ తప్పుడు నివేదికలిచ్చిన అధికారులపై చర్యలు తీసుకుంటున్నామని, ఇటీవలే ఒక అధికారిని సస్పెండ్ చేశామన్నారు. కలెక్టర్లు కూడా ఇసుక అక్రమాలపై దృష్టిసారించి అక్రమ కఠినంగా వ్యవహరించాలన్నారు. ఏపి ప్రాంతాల్లో ఖనిజాల అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయనేది గుర్తించామని, దాని ప్రకారం సత్వర చర్యలకు ఉపక్రమించాలని ముఖేష్‌కుమార్ మీనా అధికారులకు సూచించారు.

## వికసితాంధ్ర దిశగా..

# బాబువెంట అడుగులేద్దాం

- ప్రజానమ్మకాన్ని నిలబెట్టుకోవాలి
- ముఖ్యమంత్రి అనుభవం మనకు మార్గదర్శకం
- వ్యవస్థల బలోపేతానికి మీరు సహకరించాలి
- సాధించిన అధికారానికి అదే పరమావధి
- కలెక్టర్ల సదస్సులో డిప్యూటీ సీఎం పవన్ పిలుపు



అమరావతి(చైతన్య రథం): పరిపాలనాపరంగా రాష్ట్రంలో సమూల మార్పుకోసమే పూర్తి మెజారీతో ప్రజలు కూటమికి అధికారాన్ని కట్టబెట్టారని, వారి ఆశలు, అభిరుచులకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వానికి కలెక్టర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ మంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ పిలుపునిచ్చారు. సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'గత ప్రభుత్వం వ్యవస్థలను ధ్వంసం చేసింది. ఆ వ్యవస్థలను పురుజ్జీవింపచేసి బలోపేతం చేయడానికి ఎన్నో ఒడిదుడులు ఎదుర్కొని అధికారంలోకి వచ్చాం. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన బలమైన రాజ్యాంగాన్ని గత పాలకులు అన్ని విధాలుగా నిర్వీర్యం చేస్తూ ఐఏఎస్, ఐపీఎస్ వ్యవస్థను పూర్తి స్థాయిలో ఛిద్రం చేశారు. ఎవరినీ పనిచేయకుండా చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎంతో అనుభవజ్ఞుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం, ఆయన చేసే దిశానిర్దేశం, వారి సేవలు రాష్ట్రానికి ఎంతో అవసరం. వారి అపార అనుభవాన్ని, పరిపాలనా విధానాన్ని, దక్షతను నేర్చుకునేందుకు తనతోపాటు మంత్రివర్గం సిద్ధంగా ఉంది. 2047కల్లా భారతదేశం సూపర్ పవర్ కావాలనే లక్ష్యంలో భాగంగా వికసిత్ ఆంధ్రదేశ్ కూడా ముందుకెళ్లాలంటే జిల్లా కలెక్టర్లతోపాటు అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలి' అని పవన్ కల్యాణ్ కోరారు.

## చిత్తశుద్ధితో గ్రామాల అభివృద్ధి

రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి ఈ ఏడాది ఒకేరోజు రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయితీల్లో ఉపాధి హామీ పథకం అమలుపై పలు తీర్మానాలు చేస్తూ గ్రామ పంచాయితీలను బలోపేతం చేసే దిశగా తమ ప్రభుత్వం అడుగులేస్తున్నట్లు తెలిపారు. అందుకు జిల్లా కలెక్టర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తిచేశారు. 2014-19 మధ్య కాలంలో దాదాపు 10వేల గ్రామ పంచాయితీల్లో ప్రారంభించిన ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు. పిఠాపురం నియోజక వర్గంలో గ్రే వాటర్ మేనేజ్మెంట్ విధానం ద్వారా లిక్విడ్ వేస్టుమేనేజ్మెంట్ విధానాన్ని అధునాత పద్ధతిలో పైలెట్ ప్రాజక్టుగా నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్, ఇతర పథకాల క్రింద నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లను ఓడిఎఫ్ ప్లస్ క్రింద నిర్వహించనున్నట్లు తెలిపారు. జల్‌జీవన్ మిషన్ క్రింద ప్రతి గృహానికి సురక్షిత త్రాగునీటిని సరఫరా చేసేందుకు ఈనెల 15 నుంచి పల్స్ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది గ్రామ పంచాయితీల్లో 5 కోట్ల 40లక్షల ట్యాప్ కనెక్షన్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యా న్ని నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. దీనావస్థలో ఉన్న గ్రామీణ రోడ్ల పరిస్థితులను మెరుగుపర్చడంతోపాటు దాదాపు 4,729 కి.మి. మేర కొత్త రోడ్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో 29.23 శాతంమేర 37,431 చదరపు కి.మి. నోటిఫైడ్ అటవీప్రాంతం ఉందని, ఆ ప్రాంతానికి బయట 10,221 చదరపు కి.మి. పచ్చదనం విస్తరించి ఉన్న ప్రాంతంతోపాటు చెరువు తీరాలు, కొండ ప్రాంతాలు, పంచాయితీ భూములు, పలు సంస్థల భూముల్లో కూడా పచ్చదనం అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గుంటూరు, కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అటవీ ప్రాంతం తక్కువ ఉందని, ఆయా ప్రాంతాల్లో అటవీ ప్రాంతాన్ని విస్తరింపచేసేందుకు వ్యూహాత్మకంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అందుకుగాను అటవీ ప్రాంతాలను పరిరక్షించడం, ఆక్రమణలను తొలగించడం, చట్టవ్యతిరేక కార్యక్రమాలను నియంత్రించడం తదితర చర్యలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కోరారు.

## అక్టోబర్ 2న విజన్ 2047

- డాక్యుమెంట్ విడుదల చేయనున్న ప్రభుత్వం
- ప్రతి జిల్లాలో 15 శాతం వృద్ధి లక్ష్యం
- కార్యాచరణ వివరించిన పీయూష్ కుమార్

అమరావతి (చైతన్య రథం): విజన్ 2047 -వికసిత్ ఆంధ్రప్రదేశ్ దాక్యుమెంటును అక్టోబర్ 2న ప్రభుత్వం విడుదల చేయనుందని రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ వెల్లడించారు. దీనికి సంబంధించిన కార్యాచరణపై కలెక్టర్ల సదస్సులో ఆయన చర్చించారు. ప్రస్తుతానికి విజన్ దాక్యుమెంటుకు వికసిత్ ఆంధ్రప్రదేశ్ అనుకుంటున్నామని, దీనికి ఇంకా మంచి పేరు ఎవరైనా సూచించవచ్చన్నారు.



జీరో పావర్టీ, సోషల్ అండ్ ఫిజికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్, డెమోగ్రఫిక్ మేనేజ్‌మెంట్, ఈజ్ ఆఫ్ లివింగ్ అనే నాలుగంశాలు ప్రధాన లక్ష్యంగా దాక్యుమెంటు రూపొందిస్తున్నామన్నారు. ప్రతి జిల్లాలో 15 శాతం వృద్ధి సాధించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈనెల 6నుంచి 8 వరకు ప్రభుత్వ కార్యదర్శులతో నీతి ఆయోగ్ అధికారులు భేటీ అవుతారని, 15లోపు విజన్ దాక్యుమెంటుకు సంబంధించి ఆయా శాఖల అధికారులనుంచి సూచనలు సలహాలు తీసుకుంటామన్నారు. సెప్టెంబరు 1నుంచి 15 వరకు ప్రజలనుంచి సలహాలు సూచనలు తీసుకోవడానికి దాక్యుమెంటును పబ్లిక్ డొమైన్లో పెడతామన్నారు. మొత్తం 12 రకాలు ప్రాధాన్యతా అంశాలతో దాక్యుమెంటు రూపొందించడం జరుగుతుందన్నారు. అక్టోబరు 2న విజన్ 2047 దాక్యుమెంటును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చేస్తారని వెల్లడించారు.

# ఫేక్ ప్రచారాలను తిప్పి కొట్టండి: సీఎం



అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వంపై ఉద్దేశపూర్వకంగా సాగిస్తోన్న ఫేక్ ప్రచారాలను తిప్పి కొట్టాలని కలెక్టర్లు, అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. మంచిని వివరించి ప్రజలకు అవగాహన కలిగించాల న్నారు. చెడుకు సంబంధించి వాస్తవమని తెలిస్తే సాక్ష్యాధారాలతో సహా చెప్పాల్సిన బాధ్యత జిల్లా అధికార యంత్రాంగానిదేనన్నారు. భట్టిప్రోలులో రెండు గ్రూపులకు మధ్య చిన్న గొడవ జరిగితే.. పోలీసుల చొక్కా పట్టుకున్నట్టు చిత్రీకరించారు. కొందరు నకిలీ వ్యక్తులు సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ ఇష్టానుసారంగా దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. "మేం ఎవరినీ రాజకీయ బాధితులను చేయం. తప్పు చేసినవాళ్లను మాత్రం వదిలిపెట్టం. ప్రజాస్వామ్యంలో మళ్లీ తప్పులు చేయాలంటేనే భయపడాలి. 36 మందిని చంపేశారంటూ వైకాపా నేతలు ఢిల్లీకి వెళ్లి ధర్నా చేశారు. మృతి చెందినవారి పేర్లు ఇవ్వండి. ఎఫ్ఐఆర్ కాపీలు ఇవ్వండి. చర్యలు తీసుకుంటామంటే ఇప్పటి వరకు ఇవ్వలేదు. రాజకీయాలు కూడా మారాయి. రాజకీయ నేతలు పేపరు, టీవీలు పెట్టుకొని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే పరిస్థితికి వచ్చారు. ఇలాంటివి సహించరానివి' అని చంద్రబాబు హెచ్చరించారు.

# జల ప్రణాళిక సిద్ధం చేయండి

- రిజర్వాయర్లు, చెరువులు నింపేందుకు కార్యాచరణ
- ప్రతి నీటి బొట్టూ వినియోగించుకోవాలి
- అధిక దిగుబడినిచ్చే సాగు ప్రోత్సహించండి
- అన్ని తాగునీటి ట్యాంకులను సకాలంలో నింపాలి
- చివరి ఆయకట్టుకూ నీరివ్వడమే లక్ష్యం కావాలి
- అది.. నదుల అనుసంధానంతోనే సాధ్యం
- జలవనరుల సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో రిజర్వాయర్లు, చెరువులు, తాగునీటి ట్యాంకులు నింపేందుకు జల ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో జలవనరుల శాఖను సమీక్షించిన అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 6ముఖ్య నదులు (కృష్ణా, గోదావరి, పెన్నా, నాగావళి, వంశధార) ఉన్నాయని, మరో 35 చిన్న నదులు న్నాయన్నారు. అదే విధంగా 38,422 మైనర్ ఇరిగేషన్ వనరులున్నాయని అంటూ.. మొత్తంగా 26 జిల్లాల్లో 4 కోట్ల ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. ఈ నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువులు నింపేందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. ప్రస్తుత వర్షాకాల / వరద సీజన్‌లో ముందుగా వరద నీరు వృథాకాకుండా రిజర్వాయర్లు, చెరువులు నింపేందుకు సీఈలు, ఎస్ఈలతో సమీక్షించాలన్నారు. వరద నీటిని ఒడిసిపట్టి తక్షణమే విగువనున్న రిజర్వాయర్లను నింపాల్సిన అవసరాన్ని వివరించారు. చుక్క నీటినీ వృధా కాకుండా వినియోగించాలన్నారు. తక్కువ వ్యయంతో పూర్తయ్యే ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణపై దృష్టి పెట్టాలన్నారు. అలాగే, తక్కువ నీటి వినియోగం, ఎక్కువ దిగుబడినిచ్చే పంటలను ప్రోత్సహించేలా వ్యవసాయ శాఖతో కలిసి పని చేయాలన్నారు.టెయిల్ ఎండ్‌తోపాటు నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద స్థిరీకరించబడిన ప్రతి ఎకరాకూ నీరందాలని సూచిస్తూ.. కాలువలకు నీటి విడుదల ప్రక్రియను కలెక్టర్లు సునిశితంగా పరిశీలించాలన్నారు. ఈ ప్రక్రియలో నీటి పారుదల శాఖ, రెవెన్యూ, పోలీస్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖలు పాలుపంచుకోవాలన్నారు. అన్ని త్రాగునీటి ట్యాంకులను సకాలంలో నింపాలని, ప్రతి ఎకరాకూ నీరివ్వడమే లక్ష్యం కావాలన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్టుల్లో గేట్లు పెట్టడానికీ నిధులివ్వలేక పోయిందని గుర్తు చేశారు. ఎక్కడైనా గేట్ కొట్టుకుపోతే తక్షణమే ఏఈ, డీఈని డీమ్డ్ సస్పెన్షన్ చేస్తామని, డ్రోన్‌లను పెట్టి కెనాల్స్, ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలన్నారు. నదుల అనుసంధానంపై దృష్టి పెట్టాలని కలెక్టర్లకు సూచించారు.ఏ ఒక్క వ్యక్తి తప్పు చేసినా,విఫలమైనా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని గుర్తు పెట్టుకోవాలని సీఎం సూచించారు.

# సహజ సాగుపై దృష్టి



- రైతులకు ఖర్చు తగ్గించి ఆదాయం పెంచాలి
- భూసార పరీక్షలు చేసి పోషకాలు అందించాలి
- పాడి, ఆక్వా రంగాలకు ప్రాధాన్యమివ్వాలి
- వ్యవసాయం రంగం సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్య రథం): రాష్ట్రంలో సహజ సాగును మరింతగా విస్తరించి అద్భుత విజయాలు సాధిద్దామని సీఎం చంద్రబాబు కలెక్టర్లకు సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ శాఖను సమీక్షించిన అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. గతంలో ప్రకృతి సాగును ప్రోత్సహించామంటూనే, ఈసారి 20లక్షల హెక్టార్లకు విస్తరించాలన్నారు. ఆహారపు అలవాట్లలో మార్పులు వచ్చాయని, హైప్రొటీన్స్‌కు జనం ప్రాధాన్యం ఇస్తుండటంతో డిమాండ్ ఉంటోందన్నారు. గతంలో పామాయిల్, కోకో పంటలు తెచ్చామని, ఇప్పుడు హార్టికల్చర్‌లో అధిక ఉత్పత్తులు చూస్తున్నామన్నారు. మామిడి, అరటి, డ్రాగన్ క్లస్టర్లు ఏర్పాటవుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా డ్రాగన్ ఫ్రూట్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కేంద్రం కూడా క్లస్టర్ విధానం తీసుకొస్తోందని అంటూనే, హార్టికల్చర్, అగ్రికల్చర్ విధానంలో మరిన్ని మార్పులు తేవాల్సి ఉందన్నారు. పాల డైరీలు వ్యవసాయ భూమి లేనివారికి ఆదాయం పెంచుకోవడానికి బాగా ఉపయోగపడుతందని అన్నారు. నరేగా ద్వారా నిధులు కేటాయించి ఫామ్ నిర్మించు కోవడానికి ప్రోత్సాహమివ్వాలి. సంక్షేమ కార్యక్రమాలతోపాటు అదనపు ఆదాయం రావడానికి ఇలాంటి ప్రోత్సాహకాలు అందించాలని కలెక్టర్లకు సూచించారు.

2014-19 మధ్య రైతులకు ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించి ఉచితంగా పోషకాలు అందించాం. కానీ గత ప్రభుత్వం అన్నింటినీ మరుగున పడేసింది. చేపలకు ప్రపంచంలో ఎక్కువ డిమాండ్ ఉంది. ప్రతి ఒక్కరూ చేపలను ఆహారంలో తీసుకుంటున్నారు. మరింత ప్రమోట్ చేయాలని సూచిస్తూ.. కింది స్థాయిలో చెరువులు అప్పగించి చేపల ఉత్పత్తిని పెంచడంతో పాటు ఆదాయాన్ని పెంపొందించడానికి అవకాశం ఉందన్నారు. ప్రజల ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని, ఇన్‌పుట్, బీమా, మార్కెట్ లింకింగ్ కల్పించాలన్నారు. అడవుల విస్తీర్ణం పెంచాలంటూనే, హెలికాప్టర్ల ద్వారా విత్తనాలు చల్లి మొక్కలు పెంచామన్నారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో మంచి అధికారులు ఉన్నారు. అడవులు పెంపకంపై దృష్టి పెట్టాలి. వనమహోత్సవం నిర్వహించి మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాం... మళ్లీ అలాంటి కార్యక్రమాలు రావాల్సి ఉందన్నారు.వ్యవసాయంలో డ్రోన్ ఎంత మేర ఉపయోగించారో చూడాలి. వ్యవసాయంలో డ్రోన్ విధానం తీసుకొస్తే ఉపాధి అవకాశాలు కూడా తీసుకురావొచ్చు. సాగుకు అయ్యే ఖర్చును తగ్గిస్తే రైతులకు నష్టాలు నివారించగలుగుతాం.అన్ని శాఖలూ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు.

# యస్.. ఈజ్ ఆఫ్ డూయింగ్!



- అగ్రస్థానంలో ఉండేందుకే కృషి చేద్దాం
- ఇన్వెస్టర్లను భయపెట్టిన గత పాలకులు
- ఆ పరిస్థితులను మనం అధిగమించాలి..
- పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు పూర్తిచేయాలి
- విద్యుత్ కోతల ఊసే రానివ్వొద్దు..
- చేనేత వస్త్రాలను ప్రమోట్ చేద్దాం
- 7న చీరాలలో చేనేత దినోత్సవం నిర్వహణ
- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో ఏపీ రాష్ట్రం అగ్రస్థానంలో ఉండేలా చూడాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో వివిధ శాఖలను సమీక్షించిన అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 2014-19 మధ్య ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తొలి ఏడాది తప్ప మిగ తా నాలుగేళ్లు మొదటిస్థానంలో మనమే ఉన్నామని గుర్తు చేశారు. ముఖ్యంగా పెండింగులోవున్న రైల్వే క్రాసింగ్‌లు, ఫ్లై ఓవర్ల నిర్మాణంపై దృష్టి పెట్టాలలన్నారు. రోడ్ల నిర్మాణానికి సంబంధించి అటవీశాఖ కాలయాపన జరుగుతోందని, అడవులు తప్పుకు పోయి నప్పుడు స్తబ్దుగా ఉన్నారు, రోడ్ల నిర్మాణం కోసం ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారని మెత్తగా మందలించారు. పరిశ్రమలకు కేటాయించాల్సిన భూములను ప్రచారం కోసం ఇళ్ల స్థలాల కేటాయించారని, ఏపీఐఐసీలోనూ అక్రమాలు జరిగాయన్నారు. పోర్టుల నిర్మాణంలో టీడీపీ హయాంలో పీపీపీ తీసుకొస్తే, గత ప్రభుత్వం ఈపీపీ విధానం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. పోర్టులు త్వరితగతిన పూర్తవ్వాలంటూనే, 9 ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేయాలని, 4 కొత్త పోర్టులు వస్తున్నాయని సీఎం చంద్రబాబు కలెక్టర్ల దృష్టికి తెచ్చారు. మరో మూడు విమానాశ్రయాలు వస్తాయని, మొత్తం పది ఎయిర్‌పోర్టుల నిర్మాణం పూర్తవ్వాలన్నారు. గత ప్రభుత్వ దుర్మార్గ చర్యలతో రాష్ట్రానికి చెందిన వారు కూడా పెట్టుబడులు పెట్టకుండా పక్క రాష్ట్రాలకు వెళ్లి పోయారన్నారు. ఏ ప్రాజెక్టైనా ఆలస్యమైతే ఖర్చు అదనమవుతుందని అంటూ.. గతంలో పీపీఏలు రద్దు చేసినందుకు ఆయా సంస్థలకు డబ్బులు చెల్లించాల్సి వచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఉండకూడదని, విద్యుత్ సంస్కరణలు తెచ్చింది టీడీపీయేనని గుర్తు చేశారు. కొరత విద్యుత్‌ను అధికమించి మిగులు విద్యుత్ సాధించాం. కానీ తర్వాత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలతో మళ్లీ కోతలు తప్పలేదన్నారు. విద్యుత్ ఆదాకూ ప్రాధాన్యముందాలి. పవర్ కొరతవున్న చోట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాట్లు చేయాలి. పగటి పూటే రైతులకు విద్యుత్ అందించాలి. విద్యుత్ వాహనాలు వినియోగం పెరగాలని ఆదేశించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్ల నిర్మాణాలు, మరమ్మతులకు నిధులు ఖర్చు చేయలేదని, రోడ్లకు ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలోవున్న జాతీయ రహదారులకు సంబంధించి ఒక్క ఫిర్యాదూ నాకు రాకూడదని ఆదేశించారు. హ్యాండ్లూమ్స్‌ను ప్రమోట్ చేయాలంటూనే, ఈనెల 7న చేనేత దినోత్సవాన్ని చీరాలలో నిర్వహిస్తామని ప్రకటించారు. టాటా సంస్థతో మంగళగిరి చేనేతలు ఒప్పందం కుదుర్చుకుని విక్రయాలు చేస్తున్నారని, ఆ తరహా విధానాలపై కలెక్టర్లు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

చైతన్యరథం

# పేదోడి న్యాయమే లక్ష్యం!

- అనుగుణంగా ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ చట్ట సవరణ
- ఫొటోల పిచ్చితో జనం సొమ్ము జగన్ వృధా
- ప్రజాహిత పాలనకు కలెక్టర్లే సారథులు
- రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖా మంత్రి అనగాని



అమరావతి (చైతన్య రథం): గత ప్రభుత్వహయాంలో జరిగిన ల్యాండ్ గ్రాబింగ్ అంశం పునరావృతం కాకుండా ఉండేందుకై పేదవాడికి న్యాయం జరిగేలా ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని సవరించనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో మంత్రి మాట్లాడుతూ.. 1982 ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టును అనుసరించి గుజరాత్ రాష్ట్రంలో కఠినమైన నియమ నిబంధనలు, జరిమానాలను రూపొందించడం జరిగిందన్నారు. పేదవాడికి ఎటువంటి అన్యాయం జరుగకుండా ఉండేందుకై వాటికంటే మరింత కఠినమైన నియమ నిబంధనలు, జరిమానాలతో ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టును సవరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ పాలనలో దాదాపు తొమ్మిది లక్షల ఎకరాల అసైన్డ్ భూములను ఫ్రీహోల్డుగా మార్చడమేకాకుండా, దాదాపు 25 వేల ఎకరాలను రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నారన్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టిసారించి సామాన్యుడికి న్యాయం జరిగేలా వ్యవస్థను గాడిలోపెట్టాలని మంత్రి కోరారు.

ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రుల వద్దకు వచ్చే విజ్ఞప్తుల్లో 80శాతంపైగా రెవిన్యూకు సంబంధించినవేనన్నారు. ప్రజల హక్కులను కాపాడేలా రెవిన్యూ శాఖను ప్రక్షాళన చేయాలని, అధికారులంతా చట్టానికి లోబడి పనిచేయాలన్నది సీఎం అభిమతంగా వివరించారు. గత పాలకులు అరాచకాలు బయటపడకుండా మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లను దగ్ధం ఘట్టాన్ని మంత్రి ప్రస్తావించారు. మదనపల్లి వెళ్లిన రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియాకు కుప్పలు తెప్పలుగా విజ్ఞాపనలు రావడమే గత ప్రభుత్వం చేసిన కుంభకోణాలకు నిదర్శనమన్నారు.

## ఫొటోల పిచ్చి.. ప్రజాధనం వృధా

గత ముఖ్యమంత్రి ఫొటోల పిచ్చితో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ పాస్ పుస్తకాలపై ఫొటోలను ముద్రించుకోవడం దారుణమని మంత్రి అనగాని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన రీ-సర్వేను కొనసాగించినా, నిలుపుదల చేసినా సమస్యలెన్నో ఎదురవుతున్నాయని, ఈ విషయంలో గ్రామ సదస్సుల నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంపై జిల్లా కలెక్టర్లంతా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో 77 లక్షల సరిహద్దు రాళ్లున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను కోరారు.

గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయడమేకాదు, ఒకే ఒకసారి ప్రజావేదిలో జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించి, మరుసటిరోజు వేదికనే కూల్చేసిన ప్రభుత్వ సైకో స్వభావాన్ని ప్రజలు గ్రహించారే గానీ అధికారుల్లో కొందరు గ్రహించలేకపోయారన్నారు. గత ముఖ్యమంత్రి వ్యవస్థను కూల్చేందుకు ప్రయత్నించాడు కాబట్టే ఆ వ్యవస్థలే అతన్ని మింగేశాయన్నాని మంత్రి అనగాని ఎద్దేవా చేశారు.

## ప్రజాహిత పాలనకోసమే సదస్సు

'కూటమి ప్రభుత్వం వచ్చిన తదుపరి తొలిసారిగా జిల్లా కలెక్టర్లతో నిర్వహిస్తున్న సమావేశమిది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పొప్పులను సమీక్షించి రాబోయే రోజుల్లో ప్రజాహిత పరిపాలన ఎలా అందించాలో దిశానిర్దేశం చేయడానికి ఈ సదస్సు అన్నారు. సీఎంగా చంద్రబాబు బాధ్యత చేపట్టిన వెంటనే ఎన్నికల హామీల దస్త్రాలపై సంతకాలు చేశారన్నారు. నిరుద్యోగుల కోసం. మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, అన్న క్యాంటీన్ల పునరుద్దరణ, సామాజిక భద్రతా ఫించన్లు పెంపు మరియు స్కిల్ సెన్సెస్ ఫైళ్లపై సంతకాలు చేసి పలువర్గాల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా చర్యలు చేపడుతున్నారన్నారు. ఫించన్ల పంపిణీ విషయంలో కలెక్టర్లు అద్భుతంగా పనిచేసి ఒకటవ తేదీనే 97 శాతం అందజేయడం అభినందనీయమన్నారు. జిల్లా పరిపాలనా వ్యవహారాల్లో జిల్లా కలెక్టర్లు పట్టుకొమ్మలని, ప్రభుత్వ ఆలోచనా విధానాలను ప్రతిబింబించే విధంగా క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పనితీరు ఉండాలన్నారు.

అపార పరిపాలనా అనుభవమున్న సీఎం చంద్రబాబు, మానవతా దృక్పధమున్న ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆలోచనలతో రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో గాడిపెట్టాలనే కార్యక్రమం చేపట్టామన్నారు. అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు శక్తివంచన లేకుండా కృషిచేస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, నిరుపేదల సంక్షేమానికి, అభ్యున్నతికి కృషిచేయాలని మంత్రి అనగాని కోరారు.

---

## ప్రభుత్వ ప్రతిష్ట మీ చేతుల్లో.. చేతల్లో!

- కలెక్టర్లకు వందరోజుల ప్రణాళిక
- రాష్ట్ర పునర్నిర్మాణానికి సదస్సు కీలకం
- పారదర్శక పాలనకు సహకరించండి
- పెన్షన్ల పంపిణీలో మీ చొరవ గ్రేట్
- కలెక్టర్ల సదస్సులో సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వ పనితీరు,ప్రతిష్టను ఇనుమడిం పజేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ అన్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో నీరభ్ పారంభోపన్యాసం చేశారు. ఇప్పుడు నిర్వహిస్తున్న సదస్సు రాష్ట్ర పునర్నిర్మాణానికి కీలకమైందని వ్యాఖ్యానించారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు అద్దంపడుతూ ప్రభుత్వ ప్రతిష్ఠను ఇనుమడింప జేయాల్సిన బాధ్యత అంతిమంగా జిల్లా కలెక్టర్లదేనన్నారు. వచ్చే 100 రోజుల్లో ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళిక రూపొందించామని, కలెక్టర్లు సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయడంలో, సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. ప్రజా సమస్యలకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని, ఒకవేళ మీ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాకపోతే వాటిని ఆయా విభాగాల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్లు చూపిన చొరవకు అభినందనలు తెలిపారు. పెన్షన్ల పంపిణీలో కలెక్టర్లంతా యంత్రాంగంతో సమన్వయం, సంఘటితంగా పనిచేశారన్నారు. ఇదే చొరవ స్ఫూర్తిని మిగిలిన ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ చూపాలని కోరారు. రాబోయే వంద రోజుల ప్రణాళిక సఫలీకృతమై, జిల్లాలన్నీ ప్రగతిపథంలో పరిఢవిల్లేలా పనిచేస్తారని ఆశిస్తున్నట్లు నీరభ్ కుమార్ ప్రసాద్ అన్నారు.

---

## వాలంటీర్లూ.. అపోహలొద్దు!

**ఇచ్చిన మాటకు ఎన్డీయే కట్టుబడే ఉంది | మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

అమరావతి (చైతన్య రథం): వాలంటీర్ల వ్యవస్థపై తెలుగుదేశంపార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడే ఉందని సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వెల్లడించారు. వాలంటీర్ల వ్యవస్థను ఎన్డీయే ప్రభుత్వం రద్దు చేయనున్నట్లు ప్రచారంలోకి వస్తున్న కథనాలను ఖండి స్తూ.. సోమవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. వాలంటీర్ల భవిష్యత్ విషయంలో ఎన్డీయే ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని మంత్రి ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన ఉద్యోగ భద్రత హామీ, మేనిఫెస్టోలో పొందుపర్చిన అంశాల విషయంలో తెలుగుదేశం పార్టీ వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. వాలంటీర్లు తమ భవిష్యత్‌పట్ల ఎలాంటి భయాందోళనలకూ గురికావాల్సిన పని లేదన్నారు. భయాందోళనలకు గురిచేసే ఎలాంటి తప్పుడు కథనాలనూ వాలంటీర్లు నమ్మ వద్దని,కుట్రపూరిత కథనాలతో ఎన్డీయే



ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేసే దుష్ట చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ సేవల ముసుగువేసి.. వాలంటీర్ వ్యవస్థను రాజకీయంగా వాడుకున్నది వైసీపీ పాలకు లేనని దుయ్యబట్టారు. ఏడాది కాలంగా వాలంటీర్ సేవలను రెన్యువల్ చేయకుండా దగా చేసిన గత పాలకులు.. ఇప్పుడు వాలంటీర్ల భవిష్యత్‌నూ దెబ్బకొట్టేందుకు నిరాధార, కుట్రపూరిత కథనాలను ప్రచారంలోకి తేవడం దుర్మార్గచర్యగా అభివర్ణించారు. అంతే కాదు,ఎన్నికల సమయంలో వైసీపీ రాజకీయ ప్రయోజనాలకోసం వాలంటీర్లచేత బలవంతంగా రాజీనామాలు చేయించి దగా చేసిన విషయాన్ని ఇక్కడ మర్చిపోకూడదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక విధాలుగా వాలంటీర్ వ్యవస్థకు హామీలిచ్చినా..వైసీపీ పాలకులు మాయచేసి, రెచ్చగొట్టి రాజీ నామాలు చేయించి.. వాలంటీర్ల భవిష్యత్‌ను అయోమయంలోకి నెట్టడం వెనుక గత పాలకుల కుట్ర దాగివుందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడివుండే తెలుగుదేశంపార్టీ.. వాలంటీర్లకు ఎలాంటి అన్యాయం చేయదంటూనే, ప్రజాప్రభుత్వంపై అక్కసుతోవైసీపీపార్టీ ప్రచారంలోకి తెస్తున్న నిరాధారకథనాలు నమ్మి వాలంటీర్లు భయాందోళనలకు గురికావొద్దని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఆ ప్రకటనలో ధైర్యం చెప్పారు.

---

## ఆ దుర్మార్గులను వదలొద్దు

- అవసరమైతే రంగంలోకి పోలీసు జాగిలాలు
- ఏలూరు ఘటనపై మంత్రి కొలుసు ఆగ్రహం

అమరావతి (చైతన్య రథం): ఏలూరు జిల్లా పల్లెర్లమూడి గ్రామ బాలికపై జరిగిన సంఘటనపట్ల రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార మంత్రి కొలుసు పార్థసారధి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఘటనకు కారకులను తక్షణం అరెస్ట్‌చేసి తీవ్రంగా శిక్షించాలని జిల్లా యంత్రాంగాన్ని, పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. అవసరమైతే జాగిలాలను దింపి తక్షణం నిందితులను పట్టుకోవాలన్నారు. సంఘటనపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్న మంత్రి, బాధిత కుటుంబానికి అవసరమైన తక్షణ సాయం అందించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. బాలికకు అవసరమైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. ఆదివారం అర్థరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నాలుగేళ్ల పాపను ఎత్తుకెళ్లి అత్యాచారానికి పాల్పడి పామాయిల్ తోటలో వదిలేశారు. పాపను గుర్తించిన గ్రామస్థులు తల్లిదండ్రులకు అప్పగించి పోలీసులకు సమాచార మిచ్చారు. నూజివీడు ఆస్పత్రిలో ప్రాథమిక వైద్యం అందించి, అక్కడి నుంచి విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పాప ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.



# శాంతిభద్రతలే కీలకం




- సమర్థ ప్రభుత్వానికి అదే గీటురాయి
- రాష్ట్రాభివృద్ధికీ లా అండ్ ఆర్డర్ కీలకం
- అసమర్థ ప్రభుత్వం అనిపించుకోలేను
- తగినవిధంగా పోలీసింగ్ ప్రణాళిక ఉండాలి
- టెక్నాలజీని సమర్థంగా వాడుకుందాం
- త్వరలోనే కొత్త లిక్కర్ పాలసీ తెస్తాం..
- పోలీస్, ఎక్సైజ్ సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): భూసమస్యల విషయంలో ప్రజల్లో అశాంతి నెలకొందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శాంతిభద్రతల అంశంపై నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు. కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. "ప్రజలతో అసమర్థ ప్రభుత్వం అనిపించుకోవడానికి సిద్ధంగా లేను. నేరాలు అదుపు చేసేందుకు సీసీ కెమెరాలు, డ్రోన్లు వాడాలి. గత ప్రభుత్వం ప్రత్యర్థులను వేధించడానికి పోలీసు వ్యవస్థను వాడుకుంది. మదనపల్లె ఘటన జరిగితే హెలికాప్టర్ ఇచ్చి డీజీపీని పంపాను. గత ప్రభుత్వంలో కంప్యూటర్ లో చిన్నపాటి మార్పు చేసి భూములు కాజేశారు. భూములను ఫ్రీహోల్డ్ చేసి రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. నేరాలు చేసి కప్పిపుచ్చుకోవడం కొందరికి అలవాటుగా మారింది. వివేకా గొడ్డలిపోటు హత్యను గుండెపోటుగా మార్చారు. 36 మందిని రాజకీయ హత్యలు చేశారని ఆరోపిస్తున్నారు. తప్పుడు ఆరోపణలను సీరియస్‌గా తీసుకుంటున్నా. కొందరు గంజాయి తీసుకొని మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. శాంతిభద్రతల నిర్వహణపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలి. పోలీసులు గంజాయి హాట్‌స్పాట్లపై దృష్టిపెట్టాలి" అని చంద్రబాబు సూచించారు.

ఐదేళ్ల క్రితం వందల కోట్లు ఖర్చుచేసి 15 వేల కెమెరాలను ఏర్పాటుచేశాం. ఫై డేటా సేకరణ కోసం కంట్రోల్ రూమ్‌లు పెట్టాం. జిల్లాల్లో కూడా కంట్రోల్ రూమ్‌లు పెట్టాం. ఎక్కడివక్కడ వదిలిపెట్టారు. ఎవ్వరు తప్పు చేసినా సత్వరమే కనుగొనే వ్యవస్థను తీసుకొచ్చినా.. ఉపయోగించుకోకపోవడం బాధేస్తుంది. త్వరలోనే శాఖలతో స్పష్టత తీసుకొని పోలీసులకు ఏమేం కావాలి? ఇతర శాఖలకు ఏమేంకావాలి? దెబితే యూజర్ అప్లికేషన్స్ అన్నీ తెప్పిస్తాం. లేకపోతే దాన్ని ఇన్నోవేట్ చేసుకుంటూ ముందుకు పోదాం. ఇది నిరంతర ప్రక్రియ అని చంద్రబాబు వివరించారు. ఇప్పుడున్న కెమెరాలు ఎంత వరకు ఉపయోగపడతాయి? అని పరిశీలించాక కొత్త కెమెరాలు తీసుకొస్తామన్నారు. రెడ్‌లైట్ వయొలేషన్ డిటెక్షన్, రాంగ్‌వే, నో పార్కింగ్, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ డిటెక్షన్, ఫేషియల్ రికగ్నిషన్ సొల్యూషన్, క్రౌడ్ గ్యాథరింగ్, అబాండన్ ఆబ్జెక్ట్, లైటరింగ్, జోన్ మానిటరింగ్, ఫ్లెయిన్ సర్వేలెన్స్ తదితర ఘటనలన్నీ రికార్డు చేయాలి. పాట్‌హోల్స్‌ను కూడా రికార్డు చేయగల గాలి. రోడ్లమీద మొక్కలకు నీళ్లు పెట్టారా? లేదా? లేక మొక్కలు ఎండిపోతున్నాయా? అన్న దాన్నీ రికార్డు చేయాలి. ఇవన్నీ సాధ్యమేనని ముఖ్యమంత్రి స్పష్టతనిచ్చారు. స్ట్రాటజిక్ లొకేషన్‌లలో ఈ కెమెరాలు పెట్టాలని, అనలిటిక్స్‌ను తయారుచేసి, అధికారులు ఈ విధానాన్ని ఎలా వినియోగించుకోవాలో ఆలోచించాలన్నారు.

## రెవెన్యూ, పోలిసింగ్‌తో జాయింట్ మీటింగ్

ఐదేళ్లలో జరిగిన ల్యాండ్ రికార్డులపై చర్చించాం. భూ సమస్యల విషయంలో ప్రజల్లో అశాంతి ఉంది. మదనపల్లి ఫైల్స్ ఒక కేస్ స్టడీగా అభివర్ణిస్తూ.. మదనపల్లి సబ్ కలెక్టర్ ఆఫీస్ షార్ట్ సర్క్యూట్ అయి ఫైర్ యాక్సిడెంట్ అయిందని సింపుల్‌గా తేల్చేస్తున్నారు. ఇంక ఇన్వెస్టిగేషన్‌తో పనేముంది? కానీ డీజీ, సీబీసీఐడీని హెలికాప్టర్ ఇచ్చి పంపించి ఎంక్వైరీ చేయమన్నాను. నాకు లా అండ్ ఆర్డర్ అంటే గౌరవం. లా అండ్ ఆర్డర్ కరెక్ట్‌గా ఉంటేనే గుడ్ గవర్నెన్స్ అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 22ఏ.. చుక్కల భూముల విషయంలో అక్రమాలు చేశారని, సెటిల్‌మెంట్‌కు వస్తే 22ఏ తొలగించడం, లేదంటే 22ఏ పెట్టడం జరిగిందని వివరించారు.

లా అండ్ ఆర్డర్ సక్రమంగా ఉంటే సమర్థవంతమైన ప్రభుత్వం ఉన్నట్లని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో భూకబ్జాలు జరిగాయి. ల్యాండ్ గ్రాబింగ్ జరిగింది. తిరుపతి, విశాఖ, ఒంగోలు, నెల్లూరు జిల్లాలు ఒక కేస్ స్టడీ. చివరికి అడవులు, కొండలు కూడా కొట్టేశారు. అసైన్డ్ ల్యాండ్‌లను ఫ్రీహోల్డ్ చేసి కొట్టేశారు. ఎన్ని అక్రమాలు చేయాలో అన్నీ చేశారు. ఇదే తరహాలో వివేకానంద మర్డర్ జరిగింది. సాక్షి టీవీలో గుండె పోటుతో చనిపోయాడని వచ్చింది. పోస్టుమార్టం చేయాలని ఆయన కూతురు సాయంత్రం అడిగింది. పోస్టుమార్టం చేస్తే గుండెపోటు కాదు గొడ్డలి పోటు అని తేలుస్తారు. గుండెపోటు అని చెప్పే ధైర్యం వచ్చిందంటే ఏమనాలి?

మా చిన్నాన్న లేడు. చంపేశారు. అనాథనయ్యానని సింపతీ కోసం పాకులాడి.. అధికారం రాగానే ముందు అడిగిన సీబీఐ ఆర్డర్ వద్దని అనడం వాళ్లకే చెలుతుంది. ఇన్వెస్టిగేషన్ చేసే సీబీఐ ఆఫీసర్‌పై అరెస్ట్ వారెంట్ ఇవ్వడం, నారాసుర రక్తచరిత్ర అని తరువాతి రోజు పేపర్‌లో రాయిస్తారు. ఇలాంటివి ఊహించగలమా?క్రిమినల్స్‌ను తప్పుదోవ పట్టించాలంటే ఈ ఘటనే నిదర్శనం అని చంద్రబాబు విశ్లేషించారు. 36 మందిని రాజకీయ హత్యలు చేశారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబడుతూ.. రాజకీయ ముసుగులో నేరాలు చేశారు. అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఐదేళ్లలో జరిగిన తప్పులను వెలికితీసి శిక్షిస్తాం. గంజాయి ఒకపక్క, ఆడవాళ్లపై సైబర్ క్రైమ్, దౌర్జన్యాలు మరో పక్క. అలా ఒక్కో రోజు మేజర్ ఘటనగా మారుతున్నాయి. ఇలాంటివి జరగడానికి వీల్లేదని ఆదేశించారు.లా అండ్ ఆర్డర్‌ను నియంత్రించి ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## కొత్త లిక్కర్ పాలసీ తెస్తాం..

ఎక్సైజ్ శాఖను సమీక్షిస్తూ.. లిక్కర్ పాలసీపై అధ్యయనం చేస్తున్నామని, రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించి కొత్త పాలసీ తీసుకురానున్నామన్నారు. జాతీయ, అంతర్జాతీయ లిక్కర్ బ్రాండ్లను ఏపీలోకి అనుమతిస్తామని చెబుతూనే.. దీనివల్ల మద్యం అక్రమ రవాణా తగ్గుతుందన్నారు. విజిబుల్ పోలీసింగ్...ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానం ఉండాలని, ప్రజాసమస్యల పరిష్కారం మీద ఒక యాప్ తెస్తామన్నారు. గ్రీవెన్స్ వచ్చిందంటే అందులో నిజాయితీవుంటే మానవతాదృక్పథంతో ఆలోచించాలి. పరిష్కరించాలి. అసాధ్యమైనవి ఆలోచిద్దామని చంద్రబాబు సూచించారు. అలాగే, మంత్రుల దగ్గర స్టాఫ్‌ను పెడుతున్నామని, ఒక పీఆర్వో, ఇద్దరు సోషల్ మీడియా పర్సన్‌లను ఇచ్చామని సీఎం వివరించారు. తప్పుడు వార్తలు మనపై వచ్చినప్పుడు వాస్తవాలు చెప్పడం మన బాధ్యత.. అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## అప్పుల్లో రాష్ట్రం..

రాష్ట్రం ప్రత్యేక పరిస్థితుల్లో ఉందని, రూ.10 లక్షల కోట్లు అప్పులున్నాయన్నారు. 1,15,000 కోట్లు బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. ఇవి ఇలా ఉండగానే అభివృద్ధి సాధించాలి. సంక్షేమం అందించాలని సీఎం అన్నారు. అమరావతి, పోలవరం, కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్, విభజన చట్టం అంశాల విషయంలో కేంద్రం ప్రోత్సాహం ఇచ్చేందుకు ముందుకొచ్చింద న్నారు. మనం సంపద సృష్టించాల్సిన అవసరం ఉందని వివరిస్తూ.. అందుకు లా అండ్ ఆర్డర్ సరిగా ఉండాలన్నారు. ఇండస్ట్రియల్ పాలసీ, ఎంటర్ ప్రెన్యూర్ పాలసీ, ఎఫ్‌డీఐ, ఎంఎస్ఎంఈ, హార్డ్‌వేర్ ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, స్టార్టప్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎనర్జీ, లిక్కర్ పాలసీ, పీపీపీ మోడల్‌లో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్లు, వయబులిటీ గ్యాప్ ఫండింగ్, వాటర్, పీ4 పాలసీ, జీరో పావర్టీ, లాజిస్టిక్, యూత్, స్పోర్ట్స్ పాలసీలు తెస్తామన్నారు. ఎవరైనా తప్పులు చేసినప్పుడు భయపడే పరిస్థితి రావాలని అంటూ, జిల్లాల్లో కలెక్టర్, ఎస్పీల మధ్య సయోధ్య ఉండాలన్నారు. అసమర్థ ప్రభుత్వం అనిపించుకోవడానికి తాను సిద్ధంగా లేనని అంటూ, అందుకు తగినవిధంగా అధికారులు పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## స్ట్రాటజీస్‌కు పదునుపెట్టాలి

డీజీపీ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ గంజాయి అండ్ డ్రగ్స్, క్రైమ్, లా అండ్ ఆర్డర్, ఇన్విజిబుల్ పోలీస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ బిల్డింగ్, ఓవరార్చింగ్ స్ట్రాటెజీస్ తదితర అంశాలను వివరించారు. గంజాయి, డ్రగ్స్ వాడకాలను అరికట్టాలన్నారు. క్రైమ్ రేటు తగ్గించాలని, శాంతి భద్రతల విషయంలో ముందు ఆలోచనతో వ్యవహరించాలన్నారు. ?

చిన్నారులు, మహిళలపై దాడులను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అల్ల ర్లు సృష్టించే గ్రూపులు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.ఎప్పటికప్పుడు మండల, జిల్లాస్థాయి అధికారులు రివ్యూలు, సమీక్షలు చేపట్టి ప్రభుత్వ లక్ష్యాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు.



# కలెక్టర్ల సదస్సులో ఆయా శాఖలపై చర్చ

- చేపడుతున్న కార్యక్రమాలను వివరించిన అధికారులు
- నిత్యావసరాల ధరల నియంత్రణకు ప్రత్యేకాధికారులు
- ఆగస్టు 15 నుంచి ఇంటి దగ్గరకే వైద్యసేవలు ప్రారంభం
- ఆయా జిల్లాలో 100 అన్న క్యాంటీన్ల ప్రారంభానికి చర్యలు
- అడవుల విస్తీర్ణం పెంపునకు 13.5 కోట్లతో విత్తనాలు
- 4జీ కనెక్టివిటీ కోసం 5,423 గ్రామాల్లో 2,305 టవర్లు
- పర్యాటకాభివృద్ధి కోసం స్వదేశ్ దర్శన్ 2.0 ప్రాజెక్టులు
- రాష్ట్రంలో రూ.192 కోట్లతో రోడ్ల మరమ్మతులు ప్రారంభం



అమరావతి(చైతన్యరథం):కలెక్టర్ల సదస్సులో ఆయా శాఖలకు సంబంధించి ఐఏఎస్ అధికారులు తమ శాఖల్లోని వివరాలను వెల్లడించారు. ప్రైమరీ, సెకండరీ సెక్టార్లలోని అంశాలపై చర్చ జరిగింది. అలాగే సోషల్ వెల్ఫేర్, మహిళా శిశు సంక్షేమం, మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్,సీఆర్డీఏ, హెల్త్ సెక్టార్,అటవీశాఖ, పరిశ్రమలు /మౌలిక సదుపాయాలు, హౌసింగ్, టూరిజం, పంచాయతీరాజ్ విభాగాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఆయా శాఖల్లో చేపడుతున్న కార్యక్రమాలు, అమలవుతున్న పథకాలు, కోర్టుల్లో ఉన్న కేసులు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. అలాగే ఆయా శాఖల్లో చేపడుతున్న కార్యక్రమాలను ఆయా శాఖల అధిపతులు వెల్లడించారు.

## నిత్యావసరాల ధరల నియంత్రణకు ప్రత్యేకాధికారులు

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ సిద్ధార్థ్ జైన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయా జిల్లాల్లో నిత్యావసరాల ధరల నియంత్రణ కోసం జిల్లాకో ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసి ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేశంలోనే అతి తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఏపీని నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 6వేల చౌక దుకాణాల్లో త్వరలోనే ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. చౌక దుకాణాల్లో ప్రతినెలా స్టాకు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ధాన్యం సేకరణ కూడా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, పంట పండించిన కౌలు రైతులకే వారి పంట సొమ్ము దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## ప్రైమరీ సెక్టార్‌లోని అంశాలపై చర్చ

ప్రైమరీ సెక్టార్‌పై చర్చలో వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ బి.రాజశేఖర్ ఆయా విభాగాలకు సంబంధించి కలెక్టర్లు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ముఖ్యంగా లైవ్ స్టాక్ సెన్సస్, రివ్యూ అఫ్ అల్ వెటర్నరీ క్లినిక్స్, సీడ్ డిస్ట్రిబ్యూషన్, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఎం.ఎం.నాయక్ మాట్లాడుతూ పశుసంవర్థక శాఖ లక్ష్యాలు, చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. అనంత రాము మాట్లాడుతూ చేంజ్ ఇన్ ఫారెస్ట్ కవర్ అంశం గురించి వివరించారు.

## ఏపీఐఐసీ భూ సమస్యలు పరిష్కరించాలి

ఎన్.యువరాజ్ మాట్లాడుతూ క్రిటికల్ రోల్ ఫర్ ఇంప్రూవింగ్ ఇండస్ట్రియల్ ఎకో సిస్టమ్ గురించి వివరించారు. సెకండరీ సెక్టార్/ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలోని ఇండస్ట్రీస్, హ్యాండ్‌లూమ్స్/టెక్స్‌టైల్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్, ఎనర్జీ, టీఆర్‌బీ అంశాలపై చర్చించారు. ప్రభుత్వం నిర్దేశించిన 100రోజుల ప్లాన్ గురించి తెలిపారు. ఏపీఐఐసీ భూసమస్యలు, కోర్టుల్లో కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని సూచించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్, ఎంప్లాయిమెంట్ అండ్ స్కిల్ మేటర్స్, ఎంఎస్ఎంఈ అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. కె.సునీత మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయు క్తంగా అమలు చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. నాబార్డు ఆధ్వర్యంలో తీసుకుంటు న్న చర్యలను తెలిపారు. ఏటికొప్పాక బొమ్మలు, వెంకటగిరి చీరలు, కలంకారీ, మాడుగుల హల్వా, కోనసీమ కొబ్బరి, కాకినాడ కాజ, గోంగూర, బనానా ప్రసిద్ధి, రాష్ట్రంలో ఉత్పత్తుల గురించి పేర్కొన్నారు.

## శరవేగంగా పోర్టుల నిర్మాణాలు

పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ కార్యదర్శి ఎస్.ఎస్.సురేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 4 గ్రీన్ ఫీల్డ్ పోర్టుల నిర్మాణం జరుగుతుందన్నారు. 9 ఫిషింగ్ హార్బర్లలో 4హార్బర్ల నిర్మాణం జరుగుతోందని, బుడగట్లపాలెం, పూడిమడక, బియ్యపు తిప్ప, ఓడరేవు, కొత్తపట్నం ప్రారంభం కావాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో విమానాశ్రయాలను అప్ గ్రేడ్ చేస్తున్నామని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు 32 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఓర్వకల్లు విమానాశ్రయంలో సదుపాయాలు మెరుగు పర్చేందుకు చర్యలు చేపడుతున్నామని, తిరుపతి విమానాశ్రయంలో రన్ వే పెంపు, టెర్మినల్ అప్ గ్రేడ్‌కు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రాష్ట్రంలో కొత్తగా నెల్లూరు జిల్లా దగదర్తి,చిత్తూరు జిల్లా కుప్పం,పల్నాడు జిల్లా నాగార్జున సాగర్‌లో విమానాశ్రయాలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజలకు పైప్ లైన్ గ్యాస్ అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు కార్యాచరణ, ప్రణాళికను వివరించారు. కె.విజయానంద్ మాట్లాడుతూ విద్యుత్ రంగం, జిల్లాల్లో కరెంట్ సరఫరా గురించి వివరించారు. పీఎం - సూర్య ఘర్, ముఫ్త్ బిజిలి యోజన రాయితీల గురించి తెలిపారు.

## సామాజిక సంక్షేమంపై చర్చ

సోషల్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఈడబ్ల్యూఎస్, మైనారిటీ వెల్ఫేర్, ఉమెన్/ చైల్డ్ వెల్ఫేర్ అంశాలపై చర్చలో సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి, గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ కె.కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రీ మెట్రిక్ హాస్టల్స్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్, రెసిడెంట్ స్కూల్స్ సంఖ్యా వివరాలు వెల్లడించారు. 2023-24 ఏడాది అడ్మిషన్లను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాల్లో కార్యక్రమాలు, అమలు చేస్తున్న పథకాలను వెల్లడిం చారు. వచ్చే ఏడాదికి సోషల్ సెక్టార్‌లో లక్ష్యాలను విశదీకరించారు. జీఏడీ సర్వీసెస్ అదనపు బాధ్యతలు, ఈడబ్ల్యూఎస్ పి.భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ వెల్ఫేర్ స్థితిగతుల గురించి వివరించారు. మైనార్టీ సంక్షేమశాఖ కార్యద ర్శి కె.హర్షవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వక్ఫ్ భూములు, వాటి సర్వే వివరాలు, 2025, 2026, 2027 లక్ష్యాలను తెలిపారు.

## మహిళా శిశు సంక్షేమంపై చర్చ

మహిళా శిశుసంక్షేమం, దివ్యాంగుల సంక్షేమ కార్యదర్శి ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ వాస్తవ పరిస్థితుల గురించి వెల్ల డించారు. 18 ఏళ్లు నిండక ముందే జరుగుతున్న బాల్య వివాహాలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పోషకాహారాల లెక్కలను తెలిపారు. జన రద్దీ ఉండే బస్టాండ్‌లు వంటి ప్రాంతాల్లో తల్లులు పిల్లలకు పాలిచ్చే కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## ఆగస్టు 15 నుంచి ఇంటికే వైద్యసేవలు

హెల్త్ సెక్టార్‌పై చర్చలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ 2027 నాటికి టీబీ నోటిఫికేషన్ 100 శాతం, 2027 నాటికి ఫైలేరియా జీరో కేసులు, 2027 నాటికి లెప్రసీ జీరో కేసులు లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని తెలిపారు. 14416 నెంబరుతో టెలి మానస్ కాల్‌సెంటర్ ఏర్పాటుచేసినట్టు తెలిపారు. డి అడిక్షన్ సెంటర్లుకూడా ఏర్పాటుచేస్తున్నామని వివరించారు. ఎన్‌క్యూఎస్ సర్టిఫికేషన్‌లో 760ఫెసిలిటీస్ సర్టిపై చేయించామని, 2025-26ఏడాది నాటికి వందశాతం సెంటర్లను ఎన్‌క్యూఎస్ సర్టిఫికేషన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకు న్నామని తెలిపారు. ఆగస్టు 20న డీవార్మింగ్ డే సందర్భంగా 1 నుంచి 19 ఏళ్ల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు సరఫరా చేయాలని సూచించారు. చంద్రన్న సంచార రథం ద్వారా పీహెచ్‌సీ వైద్యులను గృహ వైద్యసేవలకు పంపిస్తున్నామని వివరించారు. ఆగస్టు 15నుంచి దీన్ని లాంఛనంగా ప్రారంభించనున్నామని తెలిపారు. రాష్ట్రంలో 1.56 కోట్ల పీఎం జేఏవై ఆయుష్మాన్ భారత్ కార్డులు నమోదు జరిగిందని, 38 లక్షల మందిని నమోదు చేయాల్సి ఉందని తెలిపారు. ఎన్టీఆర్ వైద్యసేవలో 4.3 కోట్ల మందికి అర్హత ఉందని, వీరిలో 1.94 కోట్ల మందికి పీఎం జేఏవైలో అర్హత ఉందని వెల్లడించారు.

## ఆగస్టు 15న 100 అన్న క్యాంటీన్లు

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, సీఆర్డీఏ, పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (ఎంఎన్ఆర్ఈజీఏ, సెర్ప్, ఆర్‌డబ్ల్యూఎస్) అంశాలపై చర్చలో పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ.కె.సింఘాల్ మాట్లాడుతూ 39,399 మంది టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు, 120 టిడ్కో కాలనీలకు సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. 12.66 లక్షల ఇళ్లకు ఏఎంఆర్‌యూటీ, ఏఎంఆర్‌యూటీ 2.0, ఏపీయూడబ్ల్యూఎస్ఎస్ఎంఐపీ తదితర పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి 100 అన్న క్యాంటీన్లు, సెప్టెంబర్ 23న మరో 83 అన్న క్యాంటీన్లు ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కింద 7,013 టీపీడీ కెపాసిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సిద్ధం చేయడం జరిగిందన్నారు. లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కింద రూ.317 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు.

## పంచాయతీరాజ్ పథకాలపై చర్చ

పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ అమలు చేస్తున్న పథకాలను వివరించారు. పంచాయతీరాజ్ ఇనిస్టి ట్యూషన్స్ (3 టైర్ సిస్టమ్), ఎంజీఎన్ఆర్ఈజీఎస్, జలకళ, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ అఫ్ రూరల్(సెర్ప్),ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ, జల్‌జీవన్ మిషన్, స్టేట్ డెవలప్‌మెంట్ స్కీమ్, ఎన్టీఆర్ సుజల, రూరల్ రోడ్స్, రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమాల విశిష్టతను వెల్లడించారు. వచ్చే ఏడాది సెర్ప్ లక్ష్యాలను పేర్కొన్నారు.

## నిర్మాణ దశలో 87,184 ఇళ్లు

హౌసింగ్, టూరిజం, యూత్/స్పోర్ట్స్, ఐటీఈ అంశాలపై చర్చలో అజయ్ జైన్ మాట్లాడుతూ గృహ నిర్మాణ రంగంలో డెవలప్‌మెంట్, వెల్ఫేర్, ఎంప్లాయిమెంట్ జనరేషన్, పావర్టీ ఎలివేషన్ వంటి కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. పీఎంఏవై (అర్బన్), పీఎంఏఎంవై(రూరల్), పీఎం జన్‌మన్,ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ కార్యక్రమాల వివరాలువెల్లడించారు. మొత్తం 26,28,353 ఇళ్లకు అనుమతిలభించగా 11,42,049 ఇళ్లు ఇప్ప టికే పూర్తయ్యాయని తెలిపారు. ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ కింద 5,44,113 ఇళ్లు మం జూరైతే ఇప్పటికే 4,56,929 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాయని, 87,184 నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు.

## స్వదేశ్ దర్శన్ 2.0 ప్రాజెక్టులు

వినయ్‌చంద్ మాట్లాడుతూ సింహాచలం, అన్నవరం, వేదగిరి ప్రాంతాల్లో చేపట్టిన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో స్వదేశ్ దర్శన్ 2.0 కింద అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లంబసింగి, కడప జిల్లాలో గండికోట ప్రాజెక్టుల వివరాలను వివరించారు. అలాగే నంద్యాల జిల్లా అహోబిళం, పల్నాడు జిల్లా నాగార్జున సాగర్ వద్ద చేపట్టిన ప్రాజెక్టుల స్థితిగతులను పేర్కొన్నారు. పర్యాటకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా ఒబెరాయ్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్, నోవాటెల్ హెూటల్స్, హయ్యత్ రీజెన్సీ హెూటల్, మే ఫెయిర్ హెూటల్స్ అండ్ రిసార్ట్స్ నిర్మాణాలు చేపట్టినట్టు వివరించారు.

## 4జీ కనెక్టివిటీ కోసం 2,305 టవర్లు

సౌరభ్ గౌర్ మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స్ మానిటరింగ్ సిస్టమ్, సీఎం కోర్ డాష్ బోర్డ్, డిస్ట్రిక్ట్ ఆర్టీజీ సెంటర్స్, సీసీ కెమెరాలు, ఈ ప్రొక్యూర్‌మెంట్ తదితర అంశాల గురించి వెల్లడించారు. జిల్లాల వారీగా 4జీ కనెక్టివిటీ వివరాలను వివరించారు. 5,423 గ్రామాల్లో 2,305 టవర్లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.

## రూ.192 కోట్లతో రోడ్ల మరమ్మతులకు చర్యలు

రోడ్లు భవనాల శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారులు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు గురించి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 12,653 కిలోమీటర్ల స్టేట్ హైవేలు, 32,725 కిలోమీటర్ల నేషనల్ హైవేలు ఉన్నాయి. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 45,378 కిలోమీటర్ల రహదారులు ఉన్నాయి. 11,038 కిలోమీటర్ల రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. రూ.192 కోట్లతో 3,971 కిలోమీటర్ల రోడ్లకు మరమ్మతులు జరుగుతు న్నాయని తెలిపారు. రూ.284 కోట్లతో 7,067 కిమీ మేర రోడ్లకు మరమ్మతులకు ప్రభు త్వం అనుమతులు ఇచ్చిందని తెలిపారు. రూ.2,153 కోట్లతో 5,731 కిమీ మేర కొత్త రోడ్లను నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు.

## అడవుల విస్తీర్ణం పెంపునకు చర్యలు

అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంత రామ్ మాట్లాడుతూ అడవుల విస్తీర్ణం పెంచాల్సిన అవశ్యకతను వివరించారు. ఉపాధి హామీలో భాగంగా గతంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగేదని, గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఇది జరగలేదని తెలిపారు. ఇప్పుడు మళ్లీ మొక్కలు నాటే కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించాలని సూచించారు. అలాగే వనం-మనం, నీరు చెట్టు, వనం పిలుస్తోంది వంటి కార్యక్రమాలు పెద్దఎత్తున చేట్టాలని ఆదేశిం చారు. రాష్ట్రంలో హరిత ఛత్రం (గ్రీన్ కవర్) విస్తరించడానికి కావాల్సిన చర్యలు తీసుకో వాలని సూచించారు. అడవుల విస్తీర్ణం పెంచే చర్యల్లో భాగంగా రూ.13.5 కోట్లతో విత్తనాలు వెదజల్లే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి జిల్లాలో 50 లక్షల విత్తనాల సీడింగ్ పనులు చేపట్టే కార్యక్రమాలను కలెక్టర్లు పర్యవేక్షించాలని కోరారు.

## తమ భూమిలోకి అడుగుపెడితే...

# వైసీపీ నేతలు చంపుతామని బెదిరిస్తున్నారు

- పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలానికి చెందిన బాధితురాలి ఆవేదన
- మార్కాపురంలో తలదాచుకుంటున్నా న్యాయం చేయాలని వేడుకోలు
- మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి భూ కబ్జాలపై ఫిర్యాదులు
- అర్జీలు స్వీకరించిన వర్ల కుమార్‌రాజా, బొల్లినేని, ఆచంట సునీత





మంగళగిరి(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలో బెదిరింపులు, భూ కబ్జాలు, దౌర్జన్యాలపై తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ న్యాయం చేయాలని మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి అర్జీదారులు తరలి వస్తున్నారు. సోమవారం ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు, తెలుగు నాడు అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు అచంట సునీతలు అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. అధికారంలో ఉన్న తాము ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని చెబుతున్నారు. తాడేపల్లి కొంపలో అడుగు పెడితేనే సెక్యూరిటీ గార్డులు తంతున్నారని ఆ పార్టీ కార్యకర్తలే చెబుతున్న విషయాన్ని గుర్తుచేశా రు. టీడీపీ కార్యాలయానికి వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్న నమ్మకంతో వస్తున్నారని, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. మేము ఓడినా గెలిచినా ప్రజల కోసం పనిచేసే నాయకులమని పేర్కొన్నారు. ప్రజలను హింసించి దోచుకుని పారిపోయే నాయకులు ఎవరో ప్రజలే గుర్తించాలని కోరారు.

### తమ భూమిలోకి అడుగుపెడితే చంపుతామంటున్నారు

– పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి స్వగ్రామంలో వైసీపీ నేతలు తన భూమిలోకి అడుగు పెట్టనివ్వడం లేదని, ఒక్క సంవత్సరానికి కౌలుకు ఇస్తే నాలుగేళ్లు అయినా కౌలు చెల్లించకుండా భూమిలోకి అడుగుపెడితే చంపేస్తామని బెదిరి స్తున్నారని బాధితురాలు పిన్నెబోయిన రవణమ్మ వాపోయింది. చంపేస్తారన్న భయంతో తాను మార్కాపురంలో తలదాచుకుంటున్నానని, న్యాయం చేయాలని ఆమె వేడుకుంది.

– టీడీపికి చెందిన తమ భూములను వైసీపీ నేతలు లాక్కున్నారని తమ భూములను తమకు ఇప్పించాలని గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొమ్మూరు గ్రామానికి చెందిన మహ్మద్ ఖాశీం, షేక్ జిలాని, షేక్ అర్షతున్నీసాలు విజ్ఞప్తి చేశారు.

– నెల్లూరు జిల్లా కొండాపురం మండలం పార్లపల్లి గ్రామ పంచాయతీలో 17 ఎకరాల 80 సెంట్లు పశువుల పోరంబోకు భూమిని వైసీపీ నేతలు కబ్జా చేశారని, దాంతో పశువుల మేతకు ఇబ్బందిగాఉందని ఆ భూమిని కబ్జా నుంచి విడిపించాలని పార్లపల్లి గ్రామస్తులు పలువురు విజ్ఞప్తి చేశారు. అదే మండలానికి చెందిన భీమ వరప్పాడు గ్రామంలో 36ఎకరాల భూమిని ప్రైవేట్ కంపెనీ పేరు మీద రిజిస్టర్ చేసి అక్రమంగా వైసీపీ నేతలు సర్పంచ్, ఉప సర్పంచ్‌లు అమ్మేశారని భీమవరప్పాడు గ్రామస్తులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.

– గత ప్రభుత్వంలో విదేశీ విద్యా కానుకకు దరఖాస్తు చేసుకున్నా తాము టీడీపీ వారమని మంజూరు చేయలేదని, విద్యాకానుక వస్తుందన్న ఆశతో తన కొడుకు విదేశా ల్లో చదువు కోసం వెళ్లాడని, విదేశీ విద్యా కానుక ఇప్పించాలని విజయవాడకు చెందిన పెంటి నాయుడు విజ్ఞప్తి చేశాడు.

– వైసీపీ నాయకుల అండతో తమ భూమిని ఆక్రమించుకున్నారని... పోలీసులు స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ముసునూరుకు చెందిన మేదూరి స్వర్ణ కుమారి ఆవేదన వ్యక్తం చేసింది. తాము ఎస్సీ కులానికి చెందిన వారం కావడంతో చెప్పులతో కొట్టి నోటికొచ్చినట్లు బూతులు తిట్టారని, నక్కా వెంకన్న,రవిలపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి తమ భూమిని ఆక్రమణ నుంచి విడిపించి న్యాయం చేయాలని వేడుకుంది.

– గత ప్రభుత్వ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల తమ భూమి ఇతరుల పేరు మీద ఎక్కిందని, దాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం తుర్లపాడు గ్రామానికి చెందిన చింతల శేషగిరిరావు ఆవేదన వ్యక్తం చేశారు.



– పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో ప్రభుత్వ భూమి డొంక పోరంబోకును పలు వురు ఆక్రమించుకున్నారని, 30 సెంట్ల విలువ దాదాపు రూ.2 కోట్లు ఉంటుందని. దాన్ని ప్రభుత్వ స్కూల్ గ్రౌండ్‌కు ఉపయోగించాలని ఆవుల సాంబశివరావు విజ్ఞప్తి చేశాడు.

– తాము టీడీపీకి చెందిన వారమని తమ ఇళ్లపై అనేక సార్లు దాడులు చేసి కొట్టారని, కొండాపురం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలం గిట్టిగుండాల పాలెం ఎస్సీ కాలనీకి చెందిన పదర్ల సువర్ణమ్మ వాపోయారు. తమకు కొట్టిన వైసీపీ నేతలపై కేసులు పెట్టి పట్టించుకోని పోలీసులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

– తనను 2019లో వైసీపీ నేతలు కిడ్నాప్ చేశారని, ఆ కేసు రాజీ కోసం తనపై అనేక అక్రమ కేసులు బనాయించడంతో ఆర్థికంగా నష్టపోవాల్సి వచ్చిందని ఆర్థిక సాయం చేయాలని కడప జిల్లా యర్రగుంట్ల మండలం వలసపల్లి గ్రామానికి చెందిన పద్మావతి విన్నవించారు.

– మాజీ మంత్రి రోజా అనుచరుడు కన్నయ్య తనను రోకలి బండతో కొట్టడం వల్ల తీవ్రగాయాలై వెన్ను సమస్యతో బాధపడుతున్నానని టీడీపీ కార్యకర్త ముని శేఖర్ వాపోయాడు. తన ఆరోగ్య సమస్య పరిష్కారానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరాడు.

– 2014 నుంచి 2019 మధ్య చేసిన నీరు చెట్టు పనుల బిల్లులను వైసీపీ అధికారంలోకి వచ్చాక నిలిపేయడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయి అప్పుల పాల య్యామని, వెంటనే బిల్లులు మంజూరు చేయాలని నెల్లూరు జిల్లాకు చెందిన పలువురు బాధితులు వాపోయారు.

– జంగారెడ్డి గూడెం డివిజన్ పరిధిలో మరికొందరు నోటరి రెన్యువల్ కోసం విన్నవించుచున్నారు. మరి కొందరు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వ బెనిఫిట్స్‌ను అందించాలని వేడుకున్నారు.

---

## అడవుల విస్తీర్ణం పెంపునకు

# చర్యలు చేపట్టాలి

- రూ.13.5 కోట్లతో జిల్లాల్లో విత్తనాలు జల్లే కార్యక్రమం
- అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంతరామ్

అమరావతి: అడవుల విస్తీర్ణం పెంపు దిశగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంతరామ్ కోరారు. సచివాలయంలో సోమవారం కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ అడవుల విస్తీర్ణం పెంచాల్సిన ఆవశ్యకత ను వివరించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గతంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగేదని, గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఇది జరగలేదని తెలిపారు. ఇప్పుడు మళ్లీ మొక్క లు నాటే కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించాలని సూచించారు. అలాగే వనం-మనం, నీరు చెట్టు, వనం పిలుస్తోంది వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో హరిత ఛత్రం(గ్రీన్ కవర్) విస్తరించడానికి కావా ల్సిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అడవుల విస్తీర్ణం పెంచే చర్యల్లో భాగంగా రూ. 13.5 కోట్లతో విత్తనాలు వెదజల్లే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి జిల్లాలో 50 లక్షల విత్త నాల సీడింగ్ పనులు చేపట్టే కార్యక్రమాలను కలెక్టర్లు పర్యవేక్షించాలని కోరారు.

---

# సాగర్‌కు భారీ వరద

## 12గేట్లు నీటిని విడుదల చేస్తున్న అధికారులు

నాగార్జునసాగర్ (చైతన్య రథం): ఎగువ నుంచి భారీగా వరద చేరుతుండటంతో నాగార్జునసాగర్ నిండుకుండలా మారింది. దీంతో సాగర్ జలాశయం 12 గేట్లను అధికారులు ఐదుఅడుగుల మేరఎత్తారు. సోమవారం ఉదయమే అధికారులు ఆరుగేట్లు ఎత్తగా.. ఆ తర్వాత మరికొన్ని గేట్లను ఎత్తారు. కృష్ణమ్మకు ఎస్ఈ నాగేశ్వరరావు, సీఈ అనిల్‌కుమార్ జలహారతి ఇచ్చి నీటిని దిగువకు విడుదల చేశారు. తొలుత దిగువ ప్రాంతాల ప్రజల అప్రమత్తత కోసం మూడుసార్లు సైరన్ మోగించారు. అనంతరం ఒక్కొక్కటిగా ఇప్పటివరకు మొత్తంగా 12గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. సాగర్ క్రస్టు గేట్ల ద్వారా దాదాపు 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదలనున్నట్లు అధికారులు వెల్లడించారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 583.60 అడుగులుగా ఉంది. పూర్తి నీటినిల్వ సామర్థ్యం 312.5 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటి నిల్వ 293.39 టీఎంసీలుగా ఉంది. సాగర్ ఇన్‌ఫ్లో 2,74,000 క్యూసెక్కులు ఉండగా.. ఔట్ ఫ్లో 1,13,889 క్యూసెక్కులుగా ఉంది.

### పులిచితల ప్రాజెక్టు గేట్లు ఎత్తిన అధికారులు

భారీగా వరదనీరు వస్తుండటంతో పల్నాడు జిల్లాలో పులిచింతల ప్రాజెక్టు గేట్లు తెరుచుకున్నాయి. నాలుగు గేట్లు ఎత్తిన అధికారులు.. 26,083 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరికొన్ని గేట్లు అర్ధరాత్రికి ఎత్తే అవకాశం కనిపిస్తోంది.ఎగువ నుంచి పులిచింతలకు 30,388క్యూసెక్కులు వరదనీరు వస్తోంది. పులిచింతల పూర్తి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీ కాగా... ప్రస్తుతం ప్రాజెక్టులో 3.61 టీఎంసీ నీరు మాత్రమే ఉంది. నాగార్జునసాగర్ గేట్లు ఎత్తి సాగర్ నుంచి లక్ష క్యూసెక్కులకు పైగా నీటిని వదిలారు. ఇవాళ రాత్రికి అది పులిచింతల ప్రాజెక్టుకు చేరుకోనుంది. అప్పటికి మరికొన్ని గేట్లు ఎత్తేందుకు అధికారుల సమాయత్తమవుతున్నారు. పులిచింతల దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచించారు. వరద ఇంకా పెరిగే అవకాశం ఉండటంతో ఆ మేరకు అధికారులు సిద్ధమయ్యారు. ప్రాజెక్టులో నీటి నిల్వలేనప్పటికీ భారీ వరద దృష్ట్యా అధికారులు గేట్లు ఎత్తారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులకు భారీగా ఇన్ ఫ్లోవుంది. వరద ఇంకా కొనసాగే అవకాశం ఉండటంతో ఆ ప్రాజెక్టుల నుంచి పులిచింతలకు నీరు రానుంది.



# రాష్ట్రానికి పట్టిన శని వైసీపీ!

- విదేశాల్లో రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారు
- పదవి పోయాక నీతులు వల్లిస్తున్నారు..
- వైసీపీ హింసకు పేర్ని సమాధానమివ్వాలి
- ఇంకా డ్రామాలాడితే.. ప్రజలు క్షమించరు
- గనులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రానికి వైసీపీ శనిలా దాపురించిందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఐదేళ్లు విధ్వంస పాలన సాగించిన వైసీపీ.. ప్రజలిచ్చిన తీర్పుతో అధికారానికి దూరమై ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేత పేర్ని నాని కలుగు దూరపలే.. పెద్ద గొర్రెలమన్న రాతింది నీతులు వల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్డీయే ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్నారన్న రోమనూరం ఒక ప్రకటనలో ...

[illegible]

# ఏపీలో పెట్టుబడుదారులకు విస్తృత అవకాశాలు

- రెన్యూబుల్ ఎనర్జీలో పెట్టుబడులకు రెడ్ కార్పెట్
- విద్యుత్ రంగంలో పెట్టుబడి పెట్టే సంస్థలతో చర్చలకు సిద్ధం
- ఎనర్జీ అసోసియేషన్స్‌తో భేటీలకు విద్యుత్ శాఖ ప్రాధాన్యం
- గత ఐదేళ్లలో ఏపీకి వచ్చిన పెట్టుబడులు శూన్యం
- సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో సన్ రైజ్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్
- ప్రవాస భారతీయులకు పిలుపునిచ్చిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ...

[illegible]

**వారితో చర్చలకు ఏపీ ప్రభుత్వం సిద్ధం...**

[illegible]

# టెట్‌కు దరఖాస్తుల వెల్లువ

- ముగిసిన దరఖాస్తుల స్వీకరణ గడువు
- పరీక్షకు 4.27 లక్షలమంది..
- షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు
- పాఠశాల విద్య డైరెక్టర్ విజయరామరాజు

అమరావతి (చైతన్యరథం): ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తుల వెల్లువెత్తాయి. ఆగస్టు 3తో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియగా.. 4,27,300 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. సెకండరీ గ్రేడ్ టీచర్ విభాగంలో పేపర్ 1-ఎకు 1,82,609మంది దరఖాస్తు చేయగా.. సెకండరీ గ్రేడ్ టీచర్ (ప్రత్యేక విద్య) పేపర్ 1- బికు 2,662 మంది పోస్టుల దరఖాస్తు చేసుకున్నారు. స్కూల్ అసిస్టెంట్ టీచర్ విభాగంలో పేపర్ 2-ఎ లాంగ్వేజెస్‌కు 64,036 మంది, మ్యాథ్స్ అండ్ సైన్స్ 1,04,788 మంది దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. సోషల్ స్టడీస్‌కు సంబంధించి 70,767 మంది, స్కూల్ అసిస్టెంట్ టీచర్ (ప్రత్యేక విద్య) పేపర్ 2- బి విభాగంలో 2,438 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ... రాష్ట్రంలో 16,347 టీచర్ పోస్టుల భర్తీకి ...

[illegible]

# ప్రకృతి సాగుపై దృష్టి

- రాబోయే ఐదేళ్లలో 20లక్షల హెక్టార్లలో సేద్యం
- 10లక్షల కౌలు రైతులకు గుర్తింపు కార్డులు
- వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్

అమరావతి (చైతన్య రథం): ఈ-పంట నమోదుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ... రాబోయే ఐదేళ్లలో 20 లక్షల హెక్టార్లను ప్రకృతి సేద్యంలోకి తీసుకురావాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ...

[illegible]

# మత్స్యకారుల పడవలకు శాటిలైట్ కమ్యూనికేషన్

- రాబోయే 3 నెలల్లో 4,500 పడవలకు ఏర్పాటు
- కలెక్టర్ల సదస్సులో మత్స్యశాఖ కార్యదర్శి వెల్లడి

అమరావతి (చైతన్య రథం): వేటకు వెళ్లేందుకు ఉపయోగించే పడవలకు శాటిలైట్ కమ్యూనికేషన్, ట్రాకింగ్ డివైజ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు మత్స్యశాఖ కార్యదర్శి ఏ బాబు తెలిపారు. ... రాబోయే 3 నెలల్లో 4500 పడవలకు డివైజ్‌లు ఏర్పాటుచేసి, ...

[illegible]

# 50శాతం అర్జీలు భూవివాదాలే!

- గత ఐదేళ్లలో జరిగిన తప్పుకు ఇది సంకేతం
- ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం
- రెవెన్యూ కార్యాలయాల భద్రతపై దృష్టి పెట్టండి
- కలెక్టర్ల సదస్సులో ఆర్పీ సిసోడియా



అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వానికి ప్రజల నుంచీ వచ్చే అర్జీల్లో గతంలో కేవలం 10 శాతం మాత్రమే భూవివాదాలకు సంబంధించి ఉండేవని, అవిప్పుడు అనూహ్యంగా 50శాతంపైగా పెరిగాయని, అంటే గత ఐదేళ్లలో ఏదో జరిగిందనే అనుమానాలు కలుగుతున్నాయని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా వెల్లడించారు. కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి అందుతున్న భూవివాదాల అర్జీల పరిష్కారానికి కలెక్టర్లంతా మొదటి ప్రాధాన్యమివ్వాలని కోరారు. గత ఐదేళ్లలో తమ భూమిని కబ్జా చేశారని, దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారనే ఫిర్యాదులు ప్రభుత్వానికి కుప్పలు తెప్పలుగా వస్తున్నాయన్నారు. గతంలో ఎన్నడూ ఈస్థాయిలో భూవివాద సంబంధిత ఫిర్యాదులు, అర్జీలు వచ్చేవి కావన్నారు. అంటే గత ఐదేళ్లలో ఏదో తప్పు జరిగిందనే అభిప్రాయం కలుగుతోందని, ఇప్పుడు ఆ ఫిర్యాదులన్నీ పరిష్కరించాల్సిన బాధత్య మనపైన ఉందన్నారు. చాలాచోట్ల అసైన్డ్ భూములు, ఇనామ్ భూముల విషయంలో అక్రమాలు జరిగాయి. చాలాచోట్ల డి పట్టాలను కూడా గిఫ్ట్‌గా ఇచ్చేశారని.. వీటన్నిటిపైనా విచారణ జరిపి రికార్డులు పునః పరిశీలించాలన్నారు. తిరుపతి, చిత్తూరు, వైయస్సార్ కడప, అన్నమయ్య, ప్రకాశం, సత్యసాయి జిల్లాల్లో ఇలాంటి వివాదాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ జిల్లాల్లో భూ వివాదాలు పరిష్కరించడానికి డిప్యూటీ కలెక్టర్ నేతృత్వంలో ఒక కమిటీ వేసి పరిష్కరించాలన్నారు. ముందుగా ఈ జిల్లాల్లో ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని ఈ కమిటీ అక్కడ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఈ ఫిర్యాదులను పరిష్కరించాలని, నెల రోజుల్లోపు ఇది పూర్తి కావాలని ఆదేశించారు.

### అర్జీలపై ఉదాసీనత వద్దు

జిల్లా కలెక్టర్లపైన ఎంతో నమ్మకంతో ప్రజలు అర్జీలు ఇవ్వడానికి వస్తారని, వాటి పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యంగా కలెక్టర్లు పనిచేయాలని కోరారు. జిల్లా కలెక్టర్లే ప్రభుత్వ పనితీరుకు ప్రతీకగా నిలుస్తారన్నారు. ప్రజలిచ్చే ఫిర్యాదులు పరిష్కరించకుండా ఉదాసీనత ప్రదర్శిస్తే వారిలో ప్రభుత్వంపట్ల నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించనప్పుడే ప్రజలు సచివాలయానికి, ప్రజా ప్రతినిధులు, మంత్రుల చుట్టూ తమ సమస్య పరిష్కారం కోసం ప్రదక్షిణలు చేస్తుంటారని చెప్పారు. కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకం కలిగించాలన్నారు. మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయం అగ్ని ప్రమాద సంఘటన రెవెన్యూ కార్యాలయాల వద్ద భద్రతా వైఫల్యాలను తెలియజేసిందన్నారు. అక్కడ 56 ఏళ్ల వీఆర్‌ఏను రాత్రి పూట కాపలా ఉంచారని, అలాగే సీసీ కెమెరాలు కూడా పనిచేయలేదన్నారు. రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ కార్యాలయాలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు ఈ భద్రతాపరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు జారీ చేసే దిశగా కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సిసోడియా సూచించారు.

### నెల రోజుల్లో మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులు: ఎంకే మీనా

ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంకే మీనా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎన్డీపీఎల్ లిక్కర్ రాష్ట్రంలోకి రాకుండా నిఘా పెట్టాలన్నారు. "ఇతర రాష్ట్రాల సరిహద్దులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు మరింత నిఘా పెట్టాలి. ఎన్నికలవేళ అక్రమ మద్యం ఎక్కడికి వెళ్లిందో అందరూ చూశారు. నెల రోజుల్లో మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపుల విధానం వస్తుంది" అన్నారు.

### దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి: హిమాన్షు శుక్లా

పౌరసంబంధాల శాఖపై ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా ప్రజెంటేషన్ ఇచ్చారు. వార్తల విశ్లేషణ కోసం ఏఐ టూల్స్ సీఎంకు చూపించారు. "సమాచార యుద్ధం ఫీల్డ్ నుంచి ఫీడ్ వరకు వచ్చింది. దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది. ఏది నిజం.. ఏది దుష్ప్రచారం. అనేది ప్రజలకు తెలపాలి. జిల్లా స్థాయిలో మీడియా మానిటరింగ్ టీమ్లు ఉండాలి. ప్రభుత్వంపై దుష్ప్రచారం జరిగితే తిప్పికొట్టే వ్యవస్థ ఉండాలి" అన్నారు.

---

# గంటాతో టీడీపీ ఇన్‌ఛార్జ్ సత్య భేటీ

## స్థాయి సంఘం, ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చ

విశాఖ (చైతన్యరథం): భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో టీడీపీ ఇన్‌ఛార్జ్ దామచర్ల సత్య సోమవారం ఎం.వి.పి.కాలనీలోని గంటా శ్రీనివాసరావు నివాసంలో భేటీ అయ్యారు. జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి ఇద్దరూ కొంతసేపు ముచ్చటించారు. జీవీఎంసీ స్థాయి సంఘం ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుచుకునేలా పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపుతున్న అభ్యర్థుల గురించి, విజయం సాధించడానికి ఏ రకంగా ముందుకు వెళ్లాలనేది మాట్లాడుకున్నారు. గెలుపే లక్ష్యంగా ఈ రెండు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలను చర్చించారు. స్థాయి సంఘం ఎన్నికల్లో 10 స్థానాలకు పోటీ చేయబోయే అభ్యర్థులను ఇప్పటికే ఖరారు చేయగా, బుధవారం ఎన్నిక జరగనుంది. టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయడానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి, మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద సత్యన్నారాయణ, ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డ కోరాడ రాజబాబు, బైరా దిలీప్ చక్రవర్తి, తాతయ్య బాబు, ప్రగడ నాగేశ్వరరావు తదితరులు ఆసక్తి చూపుతున్న విషయం తెలిసిందే. ఈ రెండు ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బహుమతిగా ఇవ్వాలన్నారు.

### గంటాను కలిసిన స్థాయి సంఘం అభ్యర్థులు

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును స్థాయి సంఘం చైర్మన్లుగా పోటీ చేస్తున్న పి.వి.నరసింహం, బొమ్మిడి రమణ, బల్ల శ్రీను, గొలగాని వీరారావు, విల్లూరి భాస్కరరావు, నొల్లి నూకరత్నం శనివారం ఆయన నివాసంలో కలిశారు. అత్యధిక మెజారిటీతో పది చైర్మన్ పదవులను దక్కించుకోవాలని గంటా అన్నారు. విజయం సాధించడానికి అనుసరించాల్సిన వ్యూహాన్ని అభ్యర్థులతో చర్చించారు. గంటా శ్రీనివాసరావును కలిసిన వారిలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, టీడీపీ నాయకులు గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు తదితరులు ఉన్నారు.



---

## 6న ఎమ్మెల్సీ నియోజకవర్గ

# ఉప ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

### విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఆగస్ట్ 6న విడుదల కానుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులకు తెలిపారు. నోటిఫికేషన్ జారీ నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందని, 13వ తేదీ వరకు కొనసాగుతుందని ( ప్రభుత్వ సెలవు దినములు మినహా ) కలెక్టర్ చెప్పారు. ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రక్రియపై సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నామినేషన్ల స్వీకరణ ఉదయం 11.00గం.ల నుంచి మధ్యాహ్నం 03.00గం.ల వరకు ఉంటుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో విశాఖ జిల్లాతో పాటు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన జెడ్.పి.టి.సిలు, ఎం.పి.టి.సిలు, మునిసిపాలిటీ సభ్యులు ఓటరుగా పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారిగా, జాయింట్ కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా, జిల్లా రెవిన్యూ అధికారి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికలకు సంబంధించిన ప్రకటన గత నెల 30న విడుదల అయిందని, అప్పటి నుంచే ఎన్నికల కోడ్ అమల్లో ఉందని కలెక్టర్ వివరించారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఆగస్టు 6న, నామినేషన్ల స్వీకరణ ఆగస్టు 13వ తేదీ వరకు ఉంటుందని అన్నారు. 14 వ తేదీన స్క్రూటినీ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. స్క్రూటినీ సమయంలో అన్ని సక్రమంగా ఉంటే ఆ నామినేషనును దాఖలు చేయడం జరుగుతుందని, లేనిచో తగిన కారణాలతో నామినేషనును తిరస్కరించడం జరుగుతుందని అయన వివరించారు. 16వ తేదీ మధ్యాహ్నం 03.00గం.ల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని, అనంతరం ఎన్నికల బరిలో ఉన్న తుది అభ్యర్థుల వివరాలను నిర్ధారించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆ తదుపరి బ్యాలెట్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఈ ఎన్నికల్లో ఈవిఎంలు ఉండబోవని, బ్యాలెట్ బాక్సులను వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ గుర్తుచేశారు. ఆగస్టు 30 వ తేదీ ఉదయం 8.00 గం.ల నుంచి సాయంత్రం 4.00 గం.ల వరకు పోలింగ్ ఉంటుందని, పోలింగ్ కేంద్రాల వివరాలు రెండు రోజుల్లో తెలియజేస్తామని అన్నారు. గతంలో నిర్వహించిన పోలింగ్ కేంద్రాల్లోనే ఈసారి ఎన్నికలు నిర్వహించేలా జిల్లా యంత్రాంగం అభిప్రాయపడుతున్నట్లు వివరించారు. సెప్టెంబర్3న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పక్షాలు, సంబంధిత శాఖల అధికారులందరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాల్సిందిగా అయన కోరారు.



ఈ సమయంలో కొత్త కార్యక్రమాలు గాని, శంకుస్థాపనలు గాని ఉండరాదన్నారు. కోడ్ అమలులోకి వచ్చినందున వెంటనే అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో ఉన్న రాజకీయ నాయకుల చిత్రపటాలు, పోస్టర్లు, బ్యానర్లు ఉండదని చెప్పారు. ఎన్నికలతో సంబంధం ఉన్న ఏ ఒక్క అధికారి జిల్లాలో గాని, ఇతర జిల్లాల్లో గాని రాజకీయ నాయకులకు సంబంధిం చిన ఎటువంటి సమావేశాలకు హాజరు కాకూడదని కలెక్టర్ వివరించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్,. ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి టి.సీతారామమూర్తి, వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు

- హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం నిర్వహించిన బొండా ఉమా



విజయవాడ (చైతన్యరథం): ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించిందని, మూడు దశాబ్దాలుగా నలుగుతున్న వివాదానికి తెరదించుతూ... ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని స్వాగతిస్తూ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అధ్వర్యంలో దేశ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎస్సీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... ఎస్సీల ఉపవర్గీకరణకు రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలని సర్వోన్నత న్యాయ స్థానం తమ తీర్పులో చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును వెలువరించిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టులో 3 రోజుల పాటు విచారణ చేపట్టారు. వర్గీకరణ సమర్థనీయమేనని నాడు కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. సుదీర్ఘ వాదనల తర్వాత సుప్రీంకోర్టు.. నిర్ణయాన్ని వెల్లడించింది. విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పును వెల్లడించింది. దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన కులాలకు లబ్ధి చేకూరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందంటూ వ్యాఖ్యానించారు. మేము ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా ఎమ్ ఆర్ పి ఎస్ దండోరా నాయకులకు తోడుగా ఉన్నాను అని తెలిపారు. తన వంతు చేసిన పనులు గుర్తు చేసుకుంటూ సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించిందంటూ బొండా ఉమా పేర్కొన్నారు.

## మొదటి జీతాన్ని విరాళంగా ఇచ్చిన ఎమ్మెల్యే అమిలినేని




కళ్యాణదుర్గం (చైతన్యరథం): మరో సారి గొప్ప మనసును, ధాతృత్వాన్ని, శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబు చాటుకు న్నారు. ఈ ప్రాంత యువత బాగు కోసం వారి ఉపాధి కల్పన కోసం తపించి ఎమ్మెల్యేగా తనకు వచ్చిన మొదటి జీతాన్ని అభయ ఫౌండేషన్ కు విరాళంగా ఇవ్వనున్నట్లు ఉచిత శిక్షణ వేదిక మీద ప్రకటించారు .. ఈ మొత్తాన్ని నిరుద్యోగ యువత బాగు కోసం వెచ్చించాలని అభయ ఫౌండేషన్ చైర్మన్ సుక్కు బాల చంద్ర స్వామిని ఎమ్మెల్యే కోరారు..



ఒంగోలు నగరంలోని కొత్తపట్నం బస్టాండ్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ వద్ద ఐటీడీపీ టీమ్ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఐ టిడిపి సభ్యులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా మంత్రి పొంగూరు నారాయణ

- కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపుతో పాటు ఆర్థిక చేయూత
- టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి విరివిగా సహాయం అందజేత
- ఆపదలో తమకు తోడుగా నిలుస్తున్న మంత్రికి చేతులెత్తి నమస్కరిస్తున్న టీడీపీ శ్రేణులు



నెల్లూరు (చైతన్యరథం): కార్యకర్తల సంక్షేమమే టీడీపీ లక్ష్యమని నమ్మిన మంత్రి పొంగూరు నారాయణ వారిని అన్నీ విధాలా ఆదుకునేందుకు ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తల కోసం తన కుటుంబసభ్యులతో కలిసి సంవత్సరానికి పది కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేసేలా నిర్ణయించుకుని... ఆ మేరకు పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి మంత్రి నారాయణ అండగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో తనను నమ్ముకున్న ఏ నాయకుడికైనా, కార్యకర్తలకు ఏకష్టం వచ్చినా... అవసరం వచ్చినా వెంటనే తన టీడీపీ శ్రేణులను అక్కడికి పంపుతూ వారి అవసరాలను తీరుస్తున్నారు. కొన్ని సందర్భాల్లో మంత్రి నారాయణనే స్వయంగా కార్యకర్తల ఇళ్లకు వెళ్లి పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారికి భరోసా ఇవ్వడంతో పాటు వారి కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. కార్యకర్తల, నాయకుల కష్టాన్ని గుర్తించారు కాబట్టే మంత్రి నారాయణను నెల్లూరు సిటీ ప్రజలు నిత్యం అభినందిస్తున్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని ఆయా డివిజన్లలో ఇన్‌చార్జ్‌ల వద్ద నుంచి సమాచారం తెలుసుకుంటున్న మంత్రి నారాయణ వారి సంక్షేమానికి, ఆర్థికంగా భరోసా ఇచ్చేందుకు కొంత ఆర్థిక సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమం నిత్యం ఏదోక ప్రాంతంలో ఆయా డివిజన్ల టీడీపీ ఇన్‌చార్జ్‌ల వద్ద నుంచి టీడీపీ శ్రేణులు మంత్రి నారాయణ అందజేసే సాయాన్ని పొందుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఒక్కరోజే 13 మంది కార్యకర్తలకు రూ.6 లక్షల నిధులు అందజేయింది భరోసా ఇచ్చారు. సిటీ నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్‌కు చెందిన విజయలక్ష్మి, నవీన్, మన్సూర్, 7వ డివిజన్‌కు చెందిన సులోచన, 9వ డివిజన్‌కు చెందిన మోహన్, మాధవ్, 13వ డివిజన్‌కు చెందిన జాన్, 15వ డివిజన్‌కు చెందిన మురళీ, 44వ డివిజన్‌కు చెందిన రియాజ్‌అహ్మద్, 48వ డివిజన్‌కు చెందిన సమీన, హుస్సేన్, శ్రీనివాసులు, 53వ డివిజన్‌కు చెందిన అమ్మణమ్మ మంత్రి పొంగూరు నారాయణ ఆయా అవసరాలను బట్టి ఆర్థిక సహాయ చెక్కులను డివిజన్ ఇన్‌చార్జ్‌ల చేతుల మీదుగా అందజేయించారు. దీంతో టీడీపీ శ్రేణులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మంత్రి పొంగూరు నారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు.

# సూపర్-6 హామీలకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది

- వైసీపీ దీనిపై అనవసర రాద్ధాంతం చేస్తోంది
- ఐఏఎస్ లకు గౌరవం తెచ్చేలా తొలి సమావేశం జరిగింది
- పేదరిక నిర్మూలనకు చంద్రబాబు తీసుకున్న నిర్ణయంపై హర్షం
- నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన



రాప్తాడు (చైతన్యరథం): గత ఐదేళ్లలో ఐఏఎస్ లు, ఐపీఎస్ ల గౌరవం తగ్గించేలా పాలన సాగిందని.. కానీ మా ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు గారి తొలి సమావేశంలోనే వారికి గౌరవం తెచ్చేలా నిర్ణయాలు తీసుకున్నారన్నారు. అధికారులంటే పాలకులకు సేవకులు కాదు.. ప్రజలకు సేవకులు అన్న విషయాన్ని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారన్నారు. సోమవారం అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయానికి అధికారులు, అనధికారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో ఆమె బిజీ బిజీగా గడిపారు. అధికారులతో పలు అంశాల పై రివ్యూ నిర్వహించారు. అలాగే ప్రజలు, కార్యకర్తలతో సమస్యలు అడిగి తెలుసుకుని.. వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జరిగిన తొలి కలెక్టర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మీద ఆమె హర్షం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాల పై వైసీపీ చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి చంద్రబాబు క్లారిటీ ఇచ్చారన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు.

వంద రోజుల ప్రణాళికతో ముందుకెళ్తున్నారన్నారు. ముఖ్యంగా పేదరిక నిర్మూలనలో భాగంగా ప్రతి నెల ఒకటవ తేదిన పేదల సేవలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం తీసుకుని రావడం హర్షనీయమన్నారు. మనం ఎంతో అభివృద్ధి చెందుతున్నామని భావిస్తున్నప్పటికీ.. ఇంకా చాలా మంది నిరుపేదలు కడు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. మేము గ్రామాలకు వెళ్లినప్పుడు ఇలాంటి వారిని చాలా మందిని చూశామన్నారు. అందుకే వారి జీవితాల్లో మార్పు తేవాలంటే వ్యక్తిగతంగా వారి కుటుంబాన్ని పైకి తీసుకుని రావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి పేదల సేవలో కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. కచ్చితంగా తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో పాటు అన్ని వర్గాలను ఉన్నత స్థితికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు.

# నెల్లూరు రూరల్ లో అభివృద్ధి పరుగులు

- కక్ష్య సాధింపులు వద్దు
- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): రూరల్ నియోజకవర్గ పరిధిలోని 37వ డివిజన్, రామ్ నగర్ లో సుమారు 20 లక్షల రూపాయల నిధులతో సి.సి. రోడ్ల పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ శంకుస్థాపన చేశారు.

మీడియాతో ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ..ప్రజలు మనమీద చాలా నమ్మకం పెట్టుకున్నారు. పదిమందికి మేలు చేసే పనులకు శ్రీకారం చుడదామన్నారు. మనకోసం కష్టాల్లో పని చేసిన నాయకుల, కార్యకర్తల గౌరవం పెరిగే విధంగా వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని ఆయన తెలియజేశారు. ఒక వారం రోజులుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఒక జాతరను తలపిస్తూ ముందుకు సాగుతున్నాయన్నారు.

రాజకీయ కక్ష్య సాధింపు చర్యలకు ఏ ఒక్క నాయకుడు పాల్పడినా సహించేదిలేదని ఆయన మీడియా ముఖంగా తెలిపారు. మాజీ మేయర్ భానుశ్రీ విజ్ఞప్తి మేరకు మరో నెలరోజుల్లో 50 లక్షల రూపాయల నిధులను ఈ డివిజన్ లో అభివృద్ధి పనులకు కేటాయిస్తామని కోటంరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ జలదంకి సుధాకర్, టీడీపీ నాయకులు గుందాల మధుసూధన రెడ్డి, కే.వి.ఆర్. విజయ్, వినోద్ కుమార్ రెడ్డి, టి.ఎస్. శ్రీనాథ్, వర్ల్లమూడి రమేష్ చౌదరి, సుధాకర్ నాయుడు, ప్రసాద్ నాయుడు, షరీఫ్ ఉద్దీన్, సిరాజ్, మిద్దె శ్రీనాథ్, హెన్రి జార్జి, వేణు, కార్తీక్, పి.వి. రాజేష్, ఉన్నం మహేష్, కత్తి సురేష్, బండి రమేష్, అఖిల్, శ్రీను, సురేష్, షాన్ వాజ్, మాల్యాద్రి, చేవూరు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాకతో రోడ్లకు మహర్దశ

- గత ప్రభుత్వం కాంట్రాక్ట్ పనులు వైసీపీ నేతల బంధువులకే అని విమర్శ
- 100 లక్షల రూపాయలతో హాట్ మిక్స్ బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాకతో స్వర్ణయుగం మొదలయ్యిందని, రాష్ట్రంలోని రోడ్లతో పాటు నియోజకవర్గంలోని రోడ్లకు మహర్దశ మొదలయ్యిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు.సోమవారం నియోజకవర్గంలోని కలెక్టరేట్ (కంకరగుంట ఆర్.ఓ.బి)నుండి మూడు బొమ్మల సెంటర్ వరకు 700 మీటర్ల హాట్ మిక్స్ బీటీ రోడ్డుకు ఒక కోటి రూపాయలు అంచనాలతో పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రోడ్లను తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని దీని వలన రోడ్డు ప్రమాదాలు మరియు ప్రజల తీవ్ర అసౌకర్యానికి గురైన కూడా పట్టించుకున్న పాపాన పోలేదని బడ్జెట్ పెట్టిన ప్రతిసారి కూడా పనులు ఒక నెలలో పూర్తి అవ్వాలని పత్రికా ప్రకటనలు ఇవ్వటమే తప్ప ఆచరణలో మొండి చెయ్యి చూపారని, అవినీతికి పాల్పడాలనుకున్న ప్రతిసారి ఏదో ఒక రోడ్డు నిర్మాణం పేరు చూపి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఆ కాంట్రాక్ట్ కూడా వారి బంధువులకి అప్పచెప్పి క్వాలిటీ కంట్రోల్ వారితో కుమ్మక్కయి నిధులను దుర్వినియోగం చేశారని, దీని వలన 6నెలలకే రోడ్డు పాడయిపోయేదని ఎమ్మెల్యే విమర్శించారు ఈ సందర్భంగా రానున్న రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు అలాగే క్వాలిటీ కంట్రోల్ విషయంలో సమీక్ష చేయబోతున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఈ కార్యక్రమంలో లామ్ వర్ధన్ రావు,సాధు రాజేష్ ఉమామహేశ్వరి, గంటా మౌళిక, గంటా పెద్దబ్బాయి, సుకవాసి శ్రీనివాస్ రావు,లామ్ నవమి, సైదా,దళవాయి కిషోర్ మరియు ఎన్.డి.యే నేతలు పాల్గొన్నారు.

# మట్టి మిద్దె కూలీ మరణించిన కుటుంబానికి రూ.10 లక్షల చెక్కును అందించిన అఖిలప్రియ

– బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే అఖిలప్రియ



ఆళ్లగడ్డ (చైతన్యరథం) : నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ చిన్న వంగలిలో మట్టి మిద్దె కూలి మరణించిన కుటుంబానికి 10 లక్షల రూపాయల చెక్కును ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అందజేశారు. నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చిన్న వంగలిలో మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందిన బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పరామర్శించారు. ప్రొద్దుటూరులో చదువుకుంటున్న అదే కుటుంబంలోని 2 వ కుమార్తె ప్రసన్నను అక్కున చేర్చుకుని నీకు నేనొక అక్కలా వున్నానంటూ ధైర్యానిచ్చారు. అఖిలప్రియ మాట్లాడుతూ..ఒకే కుటుంబం లో నలుగురు మరణించడం నన్ను ఎంతగానో కలచివేసిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆ కుటుంబానికి అండగా ఉంటామని రూ.10 లక్షలు ఇవ్వడం.. అలాగే ఆ పాప బాగోగులు చూసుకునే నాయనమ్మకు రూ.2లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మంత్రి నారా లోకేష్ అన్నతో ఈ పాప చదువు గురించి మాట్లాడడం జరిగిందని.. కచ్చితంగా ఆ పాప చదువుకు ఎంత వరకు చదివిన ఎన్టీఆర్ స్కూల్‌లోనే చదివిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

పాప చదువు బాధ్యతే కాకుండా పాప పెళ్లి అయ్యే వరకు నేను తోడుగా ఉంటానని అఖిలప్రియ హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో ఎక్కడైనా పాత పడిన మట్టి మిద్దెలు ఉంటే అధికారులకు తెలియజేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. వచ్చేది వర్షాకాలం కాబట్టి మట్టి మిద్దె ఉన్న ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.

## రాష్ట్రాన్ని పునరుజ్జీవింపజేసే దిశగా కూటమి సర్కారు

- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య
- ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉన్న నీటిని కూడా రైతులు ఉపయోగించుకోలేని దుస్థితి
- ఎత్తిపోతల పథకాలను నిర్వీర్యం చేసిన వైసీపీ



నందిగామ (చైతన్యరథం) : రాష్ట్రాన్ని పునరుజ్జీవింపజేసే దిశగా కూటమి సర్కారు శరవేగంగా అడుగులు వేస్తోందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. విభజన గాయాల నుంచి కోలుకునే దశలో మాజీ సీఎం జగన్ చేసిన విధ్వంసం నుంచి బయటపడడానికి కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు సర్వశక్తులూ ఒడ్డుతున్నారని పేర్కొన్నారు. సోమవారం కంచికచర్ల మండలం గండేపల్లిలో కీసర ఎత్తిపోతల పథకం పనులను ప్రారం భించారు. స్థానిక సెంటిని సంస్థ వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎత్తిపోతల పథకం మరమ్మతు పనులకు 25 లక్షల రూపాయలను అందించడం అభినందనీయమని అన్నారు. అంతేకాకుండా కేసర నుండి గండేపల్లి వరకు ఉన్న రోడ్డుని అభివృద్ధి చేయుట కొరకు ముందు కొచ్చిన సెంటిని యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందన అభినందిస్తున్నట్లు అదేవిధంగా ప్రభు త్వం నుండి తప్పనిసరిగా సహకారం కంపెనీకి కూడా ఉంటుందని పేర్కొన్నారు. గతంలో స్కీం అభివృద్ధికి రైతు నాయకులు మందడపు పేరయ్య, రైతులు తోడ్పడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత పాలకులు కనీస పనులు కూడా చేయకుండా మోటార్లను ధ్వంసం చేసి ఎత్తిపోతల పథకాలను భ్రష్టు పట్టించారని ఈ సందర్భంగా వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్లక్ష్యానికి కారణం నాటి వైఎస్ జగనేనని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మండిపడ్డారు. ఇది ఏమైనా కూటమి ప్రభుత్వం మంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ ఏపీకి పూర్వవైభవాన్ని తీసుకువచ్చేలా పనులను పరుగులు పెట్టిస్తున్నారని రైతుల హర్షద్వానాల మధ్య మధ్య సౌమ్య వ్యక్తం చేశారు. అధికారులు, కూటమి నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 250 మంది విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే వసంత

మైలవరం (చైతన్యరథం): నియోజకవర్గంలోని వి.వి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 250 మంది విద్యార్థులకు నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ)తో కలిసి పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, నోటు పుస్తకాలను (కిట్స్) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ



వినుకొండ (చైతన్యరథం): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, రాతపుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కళాశాల ప్రిన్సిపల్ టి. ప్రభాకర్‌రావు అధ్యక్షతన సోమవారం కళాశాలలో నిర్వ హించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు జీవి ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవి మాట్లా డుతూ... ఇప్పటి వరకు ప్రభుత్వ స్కూల్స్‌కి మాత్రమే పరిమితమైన ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు మరియు బ్యాగుల పంపిణీ ఈ ఏడాది నుండి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు కూడా ఇవ్వాలనే మంచి ఉద్దేశంతో ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు మధ్యాహ్నం భోజన పథకం అమలు చేయాలని కోరగా వారి సమస్యను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొని వెళతానన్నారు. మరో విద్యార్థిని బొల్లాపల్లి మండలం కనుమలచెరువుకు బస్సును సాయంత్రం పూట ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే స్పందించిన శాసనసభ్యులు జీవి డిపో మేనేజర్ కోటేశ్వర నాయక్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు మరియు పట్టణ పుర ప్రముఖులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు కేటాయించిన ఇళ్ళను సందర్శించిన వర్మ

- పేదల స్థలాల కోసం 64 ఎకరాలలో 30 కోట్ల స్కాం
- ఎలక్షన్ల సమయంలో ఇష్టానుసారంగా ఇళ్ల పట్టాల పంపిణీ



పిఠాపురం (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ నరసింగపురం గ్రామంలో గత ప్రభుత్వం పట్టణ నిరుపేదలకు కోసం కేటాయించిన స్థలాలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. జగన్ రెడ్డి మాట తీరు బాలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికార చేపట్టాక జగన్‌రెడ్డి ఏమి మాట్లాడుతున్నాడో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. పట్టణ నిరుపేదలకు స్థలాలు కోసం ఇచ్చిన 64 ఎకరాలలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే దొరబాబు మరియు ఎంపీ గీత సుమారుగా 30 కోట్ల స్కాం చేశారన్నారు. చిన్నపాటి వర్షాలకే మోకాళ్ళలోతు నీరుతో నిండుతుందన్నారు. భూసేకరణ పేరుతో సుమారుగా 30 కోట్లు అవినీతి, అదే విధంగా భూమి చదును (ఫిల్లింగ్) పేరుతో నరేగా పేరుతో నియోజకవర్గంలో అన్ని చెరువులలో గల మట్టిని సుమారుగా 200 కోట్లు మట్టిని తరలించి, అమ్ముకోవడం జరిగిందని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వం పట్టాలు పేరుతో ఇచ్చిన స్థలాలు ఎవ్వరికి కూడా సరిహద్దులు తెలియవని, ఎవరి ప్లాటు ఎక్కడ ఉందో కూడా తెలియని దుస్థితి నెలకొన్నదని..ఎలక్షన్ సమయంలో ఇష్టానుసారంగా చేయడం జరిగిందన్నారు. జగన్ మోహన్ రెడ్డికి ప్రతి నియోజకవర్గం నుండి భూసేకరణ, స్థలాలు ఫిల్లింగ్ లో ముడు పులు అందాలని, ఇదే వ్యవహారశైలితో వైసీపీ పాలన చేశారన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం కాదు, మీరు, మీ ఎమ్మెల్యే, ఎంపీలు చేసిన అవినీతిని గుర్తించి, వాస్తవాలు పలకాలని తెలిపారు. త్వరలో మా కూటమి ప్రభుత్వం తరుపున నిరుపేదలకు కేటా యించిన స్థలాలు పై ఏమి చేయాలి, ఎలా చేయాలి అని బాగా స్టడీ చేసి, గ్రామాల్లో వారికీ అధికంగా సెంట్ భూమి అధికంగా ఇచ్చి, గ్రామంలో ఇప్పటి వరకూ పట్టాలు ఇవ్వలేని వారికీ అర్హులుగా గుర్తించి కూటమి ప్రభుత్వం తరుపున హౌసింగ్ లోన్ కల్పించి, పేదవారికి అప్పు లేకుండా ఇల్లు కట్టించి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సకుమళ్ళ గంగాధర్, నల్లా శ్రీను, మొల్లి మరిడి రాజు, రాయుడు గణేష్, రాయుడు రాజు తదితరులు పాల్గొన్నారు.